పత్తిచేలను పరిశీలించిన శాస్త్రవేత్తలు

నవతెలంగాణ - చండూరు



చండూరు మండలంలోని దోనిపాముల గ్రామంలో ఇటీవల కురుసిన భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న పత్తి చేలను శుక్రవారం క్షేత్రస్థాయిలో శాస్త్రవేత్తల బృందం పర్యటించింది. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు కెవికె, కంపాసాగర్ శ్రీనివాస్ రెడ్డి, చంద్రశేఖర్, వ్యవసాయ అధికారి రేవతి,వ్యవసాయ విస్తరణ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముంపునకు గురైన పత్తి పంట త్వరగా కొలుకునేందుకు లీటర్ నీటికి 10 గ్రాముల 19-19-19 లేదా 10 గ్రాముల 13:0:45 కలిపి పిచికారి చేయాలని సూచించారు.

1

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ

శనివారం సెప్టెంబర్ 07,2024 www.navatelangana.com

ఆకాశంలో అద్భుత దృశ్యం

నవతెలంగాణ-నాగార్జునసాగర్

శుక్రవారం సాయంత్రం నాగార్జునసాగర్ పైలాన్ కాలనీలోని నూతన వంతెన వద్ద అద్భుత దృశ్యం ఆవిష్కృతమైంది. సాయంత్రం సూర్యస్తమయ సమయంలో ఇంద్ర ధనస్సు ఏర్పడి అబ్బుర పరిచింది. నాగార్జునసాగర్‌లో వర్షం కురిసింది. ఆ తర్వాత కొద్ది సేపటికే ఇంద్ర ధనస్సు ఏర్పడింది.సరిగ్గా సాయంత్రం సూర్యుడు అస్తమిస్తున్న సమయంలో ఇంద్రధనస్సు ఏర్పడడంతో పర్యాటకులకు కనువిందు చేసింది. దీంతో చాలామంది జనాలు ఈ అద్భుత దృశ్యాన్ని తమ సెల్ ఫోన్లలో బంధించారు. అనంతరం సోషల్ మీడియాలో షేర్ చేస్తూ వైరల్ చేశారు.



బడుగు జీవులతో బందూకులను పట్టించిన ఘన చరిత్ర సాయుధ పోరాటానిది

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-చిట్యాల

బాంచన్ దొరా....నీ కాళ్ళు మొక్కుతా.... అనే బక్క జీవులను బందూకులను పట్టించిన ఘన చరిత్ర వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానిదని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. శుక్రవారం చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దున్నేవాడిదే భూమి, గీసే వాడిదే చెట్టు అనే నినాదంతో వెట్టి చాకిరికి వ్యతిరేకంగా జరిగిన మహత్తర పోరాట ఘట్టం తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి ఉన్నదన్నారు. మనిషిని మనిషిగా చూడని సమాజంలో కొంతమంది భూస్వాములు, పటేల్ , పట్వారీ లు రజాకారుమూకల సహకారంతో అమాయక ప్రజల పై జరిపే అకృత్యాలను ఎండగట్టడమే నాటి కమ్యూనిస్టు పార్టీ నాయకుల



త్యాగాల చరిత్ర అని కొనియాడారు. సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి మాట్లాడుతూ నాటి నాయకులలో ఉన్న సేవా దృక్పథం, నేటి రాజకీయ నాయకులలో లేకపోవడం విచారకరమన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కమ్యూనిస్టులు కోరుకున్న రాజ్యం రాకుండా నయా పెట్టుబడి భూస్వామ్య ఆలోచనతో కూడిన పాలకులు వచ్చారని ,అందుకే ఫలితాలు ఆశించిన విధంగా పేదలకు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట చరిత్రకు మతరంగు పూయడం ,హిందూ, ముస్లింల ఐక్యతను దెబ్బతీస్తుందన్నారు. నిజాం రజాకారులు జరిపిన హత్యలలో 1500 మంది ప్రాణాలు కోల్పోతే, రాష్ట్ర వ్యాప్తంగా నెహ్రూ సైన్యం చేతిలో 2500 మందికి పైగా ప్రాణాలు బలి ఇచ్చారని, చరిత్రను వక్రీకరించే వాళ్లకు సమయం వచ్చినప్పుడు తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి,, రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి, ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్ష ,కార్యదర్శులు కట్ట నరసింహ ,వేముల ఆనంద్, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ ,బొజ్జ చిన్న వెంకులు ,అవిశెట్టి శంకరయ్య, అరూరి శ్రీను ,మల్లం మహేష్, కత్తుల లింగస్వామి, అరుణ, పరమేష్ , రాములు తదితరులు పాల్గొన్నారు.

హెచ్ఐవి కేసులను తగ్గించేందుకు ఆరోగ్య శాఖ కృషి చేయాలి

- కలెక్టర్ నారాయణ రెడ్డి
- హెచ్ఐవి పరీక్ష వాహనం ప్రారంభం

నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్

హెచ్ఐవి కేసులను తగ్గించేందుకు వైద్య ఆరోగ్య శాఖ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు. ప్రత్యేకించి కేసులు ఎక్కువగా వచ్చేందుకు ఆస్కారం ఉన్న ప్రాంతాలపై దృష్టి సారించాలని తెలిపారు. శుక్రవారం అయన జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో సంచార సమీకృత హెచ్ఐవి పరీక్ష వాహనాన్ని జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలు, వాహన సౌకర్యం లేని ప్రాంతాలలో హెచ్ఐవి కేసుల గుర్తింపు, బాధితులకు చికిత్స అందించేందుకు ఈ వాహనం ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ వాహనం ద్వారా ఎయిడ్స్ పై అవగాహనతో పాటు, చికిత్స, అలాగే కౌన్సిలింగ్, రక్త పరీక్షలు వంటివి నిర్వహించనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా గర్భిణులకు ఎయిడ్స్ పాజిటివ్ వచ్చినట్లయితే ముందే గుర్తించి చికిత్స అందిస్తే బిడ్డకు నెగటివ్ వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పుట్ల



శ్రీనివాస్, ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారులు వేణుగోపాల్ రెడ్డి, డాక్టర్ అరుంధతి, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ అధికారి డాక్టర్ కళ్యాణ చక్రవర్తి, జిల్లా ఎయిడ్స్ ప్రాజెక్టు మేనేజర్ సుధాకర్, సూపర్‌వైజర్ సంపతయ్య, పాల్గొన్నారు.

వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్

వినాయక చవితి సందర్భంగా జిల్లా కలెక్టర్ సి నారాయణరెడ్డి జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. సర్వవిఘ్నాలను తొలగించి జిల్లా ప్రజలకు మంచి చేకూర్చాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో వినాయక చవితి ఉత్సవాలను నిర్వహించుకోవాలని ఆకాంక్షించారు.

బైరు మల్లయ్య స్ఫూర్తితో ... ప్రజా ఉద్యమాలను తీవ్రతరం చేయాలి



- 4వ వర్థంతి సభలో సీపీఐ(ఎం) నేతలు

నవతెలంగాణ-క్లాక్‌టవర్

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధులు, సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు బైరు మల్లయ్య స్ఫూర్తితో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలను తీవ్రతరం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నారి అయిలయ్య, పాలడుగు నాగార్జున, సయ్యద్ హాశం పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక దొడ్డి కొమరయ్య భవన్‌లో బైరు మల్లయ్య 4వ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మల్లయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ పాలకులు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించడమే ఆయనకు మనం అర్పించే ఘనమైన నివాళి అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై భారాలు వేయడంలో పోటీపడుతున్నాయని విమర్శించారు. బైరు మల్లయ్య చివరి వరకు తను నమ్మిన సిద్ధాంతం కోసం కట్టుబడి నిలకడగా పార్టీ కోసం పని చేశారని గుర్తు చేశారు. నాటి నకిరేకల్ శాసనసభ్యులు నర్రా రాఘవరెడ్డి సహకారంతో పేదలకు భూముల పంచడంలో, ఇండ్ల స్థలాలను పంపిణీలో కీలకపాత్ర పోషించారన్నారు. గీసే వాడికే చెట్టు కావాలని అనేక పోరాటాలు సాధించి టీఎఫ్‌టీలను సొసైటీలుగా మార్చిన ఘనత ఆయన దక్కిందన్నారు. ఆయన ఆశయ సాధన కోసం పార్టీ శ్రేణులంతా ఐక్యంగా ప్రజా ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు లిఅనంతుల శంకరయ్య, మహ్మద్ సలీం, పి. నర్సిరెడ్డి, దండంపల్లి సత్తయ్య, పామనగుండ్ల అచ్చాలు, కొండ వెంకన్న, నలుపరాజు సైదులు, సైదులు, బీమగాని గణేష్, బొల్లు రవిందర్‌లి తదితరులు పాల్గొన్నారు.

నల్గొండ కలెక్టరేట్ : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో దున్నేవాడికే భూమి గీసే వాడికే చెట్టు అనే నినాదంతో కలుగీత కార్మికుల హక్కుల కోసం పోరాడిన ఉద్యమ నేత కామ్రేడ్ బైరు మల్లయ్య అని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు దండెంపల్లి సత్తయ్య అన్నారు. శుక్రవారం పట్టణంలోని 11వ వార్డు కతాలగూడెం సర్వాయి పాపన్న విగ్రహం దగ్గర ఆ పార్టీ సీనియర్ నాయకులు కామ్రేడ్ బైరు మల్లయ్య 4వ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయనమాట్లాడుతూ చిన్నతనం నుండే దోపిడీదారులకు నైజాం కు వ్యతిరేకంగా పోరాటం చేశారని కొనియాడారు. ఆ పార్టీ శాఖ కార్యదర్శి పనస చంద్రయ్య అధ్యక్షతన జరిగిన సభలో ఆ పార్టీ పట్టణ కమిటీ సభ్యులు దండెంపల్లి సరోజ, మారగోని నగేష్, సర్వాయి పాపన్న యూత్ అధ్యక్షుడు పాలకూరి సంతోష్ గౌడ్ ,సభ్యులు దండెంపల్లి మారయ్య, యాదయ్య, కల్లుగీత గీత కార్మిక



సంఘం నాయకులు పాలకూరి శ్రీహరి, పజ్జూరి అశోక్, పామనగుండ్ల రాజు, గోపగోని మల్లయ్య, పల్లె గోపి, దండెంపల్లి శంకర్, వెంకన్న పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : బైరు మల్లయ్య స్ఫూర్తితో ప్రజాఉద్యమాలను తీవ్రతరం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఎస్ ఆర్ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. బైరు మల్లయ్య నాలుగవ వర్ధంతిని కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో మండల పరిధిలోని ఔరవాణి గ్రామంలో బైరు మల్లయ్య విగ్రహానికి పూల మాలవేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ



పోరాట యోధులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు . సీనియర్ నాయకులు బైరు మల్లయ్య స్ఫూర్తితో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలను తీవ్రతరం చేయాలన్నారు. బైరు మల్లయ్య చివరి వరకు తను నమ్మిన సిద్ధాంతం కోసం కట్టుబడి నిలకడగా పార్టీ కోసం , గీత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం పని చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కుమారులు బైరు నరేందర్, బైరు భాస్కర్, బైరు అశోక్ ,శాఖ కార్యదర్శి కల్లూరి కంఠమహేశ్వరం, కృష్ణారెడ్డి నాగచారి కల్లూరి బాలరాజ్ , ఎల్లయ్య గీత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

డీజే ఏర్పాటుకు అనుమతుల్లేవు

- ఎస్పీ శరత్ చంద్ర పవార్

నవతెలంగాణ-క్లాక్‌టవర్

వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు శాంతియుత వాతావరణం భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని ప్రజలకు ఇబ్బంది కలిగించే అధిక శబ్దం కలిగించే లౌడ్ స్పీకర్లు, డీజేలకు అనుమతి లేదని ఎస్పీ శరత్‌చంద్రపవార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. డీజే నిర్వాహకులు ఎట్టి పరిస్థితుల్లోనూ వినాయక మండపల వద్ద గాని, ఊరేగింపులకు గాని ఏర్పాటు చేయకూడదని పేర్కొన్నారు.గణేష్ విగ్రహాల వద్ద నిర్వాహకులు స్పీకర్లను తక్కువ సౌండ్ తో రాత్రి 10 గంటల వరకు మాత్రమే వినియోగించాలని పేర్కొన్నారు.. అదే విధంగా పాఠశాలలు, కళాశాలలు, ఆసుపత్రులు, ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలకు ,ఇతర ప్రార్థనా మందిరాలకు ఇబ్బంది కలిగేలా చేయొద్దని పేర్కొన్నారు. వినాయక విగ్రహాల ఏర్పాటు చేయుటకు నిర్వాహకులు https://policeportal.tspolice.gov.in/index.htm నందు వివరాలు పొందుపరిచి అప్లికేషన్‌ను సంబంధిత పోలీస్ స్టేషన్‌లో అందజేయాలని సూచించారు. వినాయక ఉత్సవ కమిటీ నిర్వాహకులు పోలీసు వారి సూచనలు పాటిస్తూ సహకరించగలరని కోరారు.

జాతీయ సమైక్యత శిబిరానికి వాలంటీర్ల ఎంపిక

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



ఎన్ఎస్ఎస్ జాతీయ సమైక్యతా శిబిరానికి వాలంటీర్ల ఎంపిక ఎంజీయూలో శుక్రవారం నిర్వహించారు భారత ప్రభుత్వ క్రీడలు యువజనుల సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో కర్ణాటక రాష్ట్రంలో ఈనెల 17నుండి23. వరకు బెంగళూరు లో నిర్వహించే జాతీయ సమైక్యత శిబిరానికి-2024 కు ఉమ్మడి జిల్లా నుంచి అర్హులైన వాలంటీర్లలను ఎంపిక చేశారు. ప్రతిభ చూపిన వారికి భాషా పరిజ్ఞానం కమ్యూనికేషన్స్ స్కిల్స్ సాంస్కృతిక అంశాల్లో ఇంటర్వ్యూలు నిర్వహించి 10ఎంపిక చేశారు. ఎంపికైన విద్యార్థులను ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ మద్దిలేటి, యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ అల్వాల రవి, ఓ ఎస్ డి టు విసి ప్రొఫెసర్ కొప్పుల అంజిరెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో పీఓలు మాధవి, జ్యోతి సుచరిత, సాయి ,వర్ధన్, వీరేష్ నాయక్ ,కృష్ణ, సంజీవ్, కరుణాకర్, ఎన్ఎస్ఎస్ కార్యాలయం జూనియర్ అసిస్టెంట్ హరికిషన్ పాల్గొన్నారు.

8న డాక్టర్ కూరెళ్ల విఠలాచార్యకు పౌర సన్మానం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

ఈ నెల 8న నల్లగొండలోని విశ్వకర్మభవనంలో ఉదయం 11గంటలకు ఉమ్మడి దాశరథి పురస్కార గ్రహీత, కూరెళ్ల గ్రంథాలయ వ్యవస్థాపకులు డా. కూరెళ్ల విఠలాచార్యకు ఇటీవల పద్మశ్రీ అవార్డు స్వీకరించిన సందర్భంగా సాహిత్య సామాజిక సేవా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో పౌర సన్మాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు నిర్వహణ కమిటీ అధ్యక్షులు దాసోజు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కన్నెగంటి సత్యనారాయణ చారి, కన్వీనర్ పెందోట సోము శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈకార్యక్రమానికి జస్టిస్ కునూరు లక్ష్మణ్,వనపర్తి సూపరింటెండెంట్ పోలీస్ రావుల గిరిధర్, తెలంగాణ సాహిత్య అకాడమీ మాజీ చైర్మెన్ జూలూరు గౌరీశంకర్, డాక్టర్ కృష్ణ కౌండిన్య హాజరుకానున్నట్లు తెలిపారు.

గణేశ్ నిమజ్జనం ఏర్పాట్లును పరిశీలించిన సబ్ కలెక్టర్

నవతెలంగాణ-మిర్యాలగూడ



గణేశ్ నిమజ్జనం ఏర్పాట్లను సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ మాలెంపాటి శుక్రవారం పరిశీలించారు. దామరచర్ల మండలంలోని వాడపల్లి కృష్ణమూసి, వంతెన పై ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక చవితి ముగిసిన మూడో రోజు నుంచి గణేశ్ నిమజ్జనాలు జరుగుతాయని వాడపల్లి వద్ద నిమజ్జనాలు చేసేటప్పుడు భక్తులు నిబంధనలు పాటించాలని సూచించారు. అగ్నిమాపక వైద్య పోలీస్ అధికారులతో సమన్వయంతో గట్టి బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. శోభయాత్రలో సందర్భంగా ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఆయన వెంట రూరల్ సీఐ వీరాబాబు, మున్సిపల్ కమిషనర్ ఎండి యూసుఫ్ ఉన్నారు.

ఇసుకను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై రామ్మూర్తి అన్నారు. శుక్రవారం తెల్లవారుజామున అందిన సమాచారం మేరకు పట్టణంలో ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్‌ను పట్టుకొని స్టేషన్ తరలించారు. యజమాని రమావత్ లాలుపై కేసు నమోదు చేసినట్టు తెలిపారు.

మట్టి వినాయకుని విగ్రహాల పంపిణీ

నవ తెలంగాణ- నకిరేకల్

వినాయక చవితిని పురస్కరించుకొని నకిరేకల్ పట్టణంలో మునిసిపాలిటీ ఆధ్వర్యంలో శుక్రవారం మట్టి వినాయకుని విగ్రహాలను పట్టణంలోని మెయిన్ సెంటర్‌లో స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ బాలయ్య, పిఎసిఎస్ చైర్మెన్ నాగులంచ వెంకటేశ్వరరావు, కౌన్సిలర్లు వెంకన్న, సైదులు, సునీల్, కాంగ్రెస్ నాయకులు కృష్ణమూర్తి, శ్రీను, వెంకన్న, శ్రీకాంత్, లక్ష్మణ్, గంగాధర్ రావు పాల్గొన్నారు.



మళ్లీ ప్రారంభమైన కృష్ణమ్మ జలసవ్వడి

- 24 గేట్ల ద్వారా కొనసాగుతున్న నీటి విడుదల
- ఎగువనుండి 2,36,302 క్యూసెక్కుల ఇన్ ఫ్లో

నవతెలంగాణ-నాగార్జునసాగర్

నాగార్జున సాగర్ కు కృష్ణమ్మ పోటెత్తుతోంది. ఎగువ రాష్ట్రాల్లో కురుస్తున్న భారీ వర్షాలతో నాగార్జున సాగర్ డ్యామ్ కు జలసవ్వడి మళ్ళీ మొదలైంది. దీంతో అధికారులు 24 క్రస్ట్ గేట్లను 5 అడుగుల మేర ఎత్తి 1,94,160 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.శ్రీశైలం జలాశయం నుండి 2,36,302 క్యూసెక్కుల వరద ప్రవాహం కొనసాగుతుంది. దీంతో నాగార్జున సాగర్ ప్రాజెక్టు జలకళ సంతరించుకుంది.డ్యామ్ గేట్లను తెరవడం మూడవసారి కావడం విశేషం.



నాగార్జునసాగర్ సమాచారం

పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులకు కాగా ప్రస్తుతం 589.90 అడుగులవద్ద నీరు నిల్వవుంది.డ్యామ్ పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 312 టీఎంసీలు కాగా ప్రస్తుతానికి 311.7462 టీఎంసీల నీరు నిల్వ ఉంది.జలవిద్యుత్ కేంద్రం ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేపడుతూ 28,339 క్యూసెక్కుల నీటిని,కుడి కాలువ ద్వారా 8490 క్యూసెక్కుల నీటిని,ఎడమ కాల్వద్వారా 3035 క్యూసెక్కుల నీటిని,ఎస్.ఎల్.బి.సి ద్వారా 1800 క్యూసెక్కుల నీటిని,లోలేవల్ కెనాల్ ద్వారా నీటి విడుదల లేదు.రిజర్వాయర్ నుండి మొత్తం 2,36,302 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

9న పీహెచ్‌డీ ప్రవేశ ఇంటర్వ్యూలు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం నిర్వహించిన పీహెచ్‌డీ ప్రవేశ పరీక్షలో మెరిట్ సాధించిన విద్యార్థులకు 9న న మౌఖిక పరీక్ష నిర్వహించనున్నట్లు డైరెక్టర్ ఆచార్య ఆకుల రవి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులకు ముందుగానే సమాచారం అందించిన దృష్ట్యా ఉదయం 10 గంటల కల్లా పరీక్ష కేంద్రానికి చేరుకొని హాజరు కావాలని తెలిపారు. కెమిస్ట్రీ కంప్యూటర్ సైన్స్, ఎంబీఏ విభాగాల్లో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నారు. అని పేర్కొన్నారు.

అల్పాహారం అందజేత

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

స్థానిక ఏరియాస్పత్రిలో రోగులకు, రోగుల సహాయకులకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 670వ రోజు శుక్రవారం అల్పాహారాన్ని వితరణ చేశారు. ఈ సందర్భంగా మీల్స్ ఆన్ వీల్స్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ మాశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ దాతలు మోహన్రావు తీగల జన్మదిన సందర్భంగా ఏరియాస్పత్రిలోని రోగులకు బంధువులకు అల్పాహారమందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగ్ బాబు, వెంకటేశ్వర్లు, సామ శ్రీనివాస్, మిట్టపల్లి విజయభాస్కర్, శంకర్ నాయక్, రమేష్, నాగయ్య, తారా సింగ్, పండు ,తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు

- రాష్ట్రస్థాయి పోటీల నిర్వహణ అభినందనీయం
- మిర్యాలగూడ ఎమ్మెల్యే బీఎల్ఆర్

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఏదైనా తమకు నచ్చిన క్రీడలో చిన్నతనం నుంచే శిక్షణ పొందుతూ నిరంతర సాధన చేస్తే భవిష్యత్తు ఉజ్వలంగా మారుతుందని మిర్యాలగూడ ఎమ్మెల్యే బీఎల్ఆర్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఎన్ఎస్పి క్యాంప్ డీఎస్సీ ఇండోర్ స్టేడియంలో బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో.. మూడు రోజులుగా నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి అండర్ 11 బాల బాలికల బ్యాడ్మింటన్ పోటీల ముగింపు మహోత్సవానికి హాజరై మాట్లాడారు. మిర్యాలగూడ వంటి చిన్న పట్టణంలో రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. బాలికల డబల్స్ విభాగంలో మెదక్ జిల్లాకు చెందిన కోరుకొండ లోక్ష ,నిమ్మ సాన్వి విజేతలుగా నిలిచారు. బాలుర డబుల్స్ విభాగంలో మెదక్ జిల్లాకు చెందిన ముసుకుల రిత్విక్ రెడ్డి, రాపోలు



హర్షిత్ విజయ్ విజేతలుగా నిలిచారు. బాలుర సింగిల్స్ విభాగంలో మెదక్ జిల్లాకు చెందిన ముసుకుల రిత్విక్ రెడ్డి, బాలికల సింగిల్స్ విభాగంలో మెదక్ జిల్లాకు చెందిన నిమ్మ సాన్వి విజేతలుగా నిలిచారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ ఆర్గనైజింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ ప్రశాంత్, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ అంజయ్య, బ్యాడ్మింటన్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి తోట రంగారావు, పి నవీన్ కుమార్, బ్యాట్ మెంబర్ యు వి ఎస్ బాబు, జిల్లా కోచ్ మారబోయిన రామకృష్ణ, నేతి రాహుల్ సాంకృత్యాన్ ,పలు జిల్లాల కార్యదర్శులు పాల్గొన్నారు.

ఆసిఫ్‌నహర్ కాల్వ ద్వారా చెరువులు, కుంటలు నింపాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి

నవతెలంగాణ-కట్టంగూర్

ఆసిఫ్‌నహర్ కాల్వ ద్వారా మండలంలోని వివిధ గ్రామాల చెరువులను, కుంటలు ను నింపాలని సీపీఐ(ఎం) రాష్ట్ర సభ్యులు తుమ్మల వీరారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని స్మారక భవనంలో నిర్వహించిన ఆ పార్టీ మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. నిజాం హయాంలో నిర్మించిన ఆసిఫ్‌నహర్ కాల్వ పూడికతో నిండిపోయిందని నాటి నుంచి నేటి వరకు ఎన్నో ప్రభుత్వాలు మారిన ఆధునీకరణకు నోచుకోలేదన్నారు. కాల్వనిండా పూడిక చెత్త పేరుకపోవడంతో నీటి ప్రవాహానికి అడ్డంకిగా మారి చెరువులు, కుంటలు నిండడం లేదన్నారు. దాంతో చెరువు ఆయకట్టు రైతులు పంటలు పండించలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆసిఫ్ నగర్ కాల్వ ద్వారా మండలంలోని రెండు పాయల ద్వారా 14 గ్రామాలు పది చెరువులు నిండితే సుమారు 4000 ఎకరాలు సాగయ్యేందుకు అవకాశం ఉందన్నారు. అనేకసార్లు



రైతులు, ప్రజా సంఘాలు అధికారులకు ప్రభుత్వానికి వినతి పత్రాలు అందించినా ఉపయోగం లేకుండా పోయిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, స్థానిక మంత్రి, స్థానిక ఎమ్మెల్యే స్పందించి ప్రత్యేకమైన నిధులు కేటాయించి ఆసిఫ్‌నహర్ కాల్వను పూర్తిగా ఉపయోగపడే విధంగా పూడిక చెత్త చెదారని తొలగించి మండలంలోని అన్ని గ్రామాల చెరువులను కుంటలను నింపాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి పెంజర్ల సైదులు ,మండల కమిటీ సభ్యులు. కక్కిరేణి రామస్వామి, ఊట్కూరి యాదయ్య, కట్టబక్కయ్య, జాల రమేష్ గడగోజురవీంద్ర చారి పాల్గొన్నారు.

హాస్టల్ విద్యార్థులకు మెస్ , కాస్మోటిక్ చార్జీలు పెంచాలి

- జిల్లా అధ్య,కార్యదర్శులు నరేశ్, శంకర్

నవతెలంగాణ-క్లాక్‌టవర్

హాస్టల్ విద్యార్థులకు మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకారపు నరేశ్, ఖమ్మంపాటి శంకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆ సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 2 నుంచి సంక్షేమ హాస్టల్లో సంరక్షణ ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ కై చేపట్టిన మోటర్ సైకిల్ పోరుయాత్ర శుక్రవారం పట్టణంలో క్లాక్ టవర్ సెంటర్లో ముగిసింది. ఈ యాత్రకు డీవైఎఫ్ఐ, ఐద్వా ప్రజాసంఘాలు స్వాగతం పలికి పూలదండలు వేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 26 మండలాలలో మోటార్ సైకిల్ యాత్ర అత్యంత విజయవంతంగా నిర్వహించామన్నారు. ఈ యాత్ర దృష్టికి విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు అనేకం వచ్చాయన్నారు. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ బీసీ సంక్షేమ హాస్టల్లో విద్యార్థుల పరిస్థితి అగమ్యగోచరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు 9 నెలలు గడుస్తున్నా గాని హాస్టల్ విద్యార్థులకు



మెస్ చార్జీలు విడుదల చేయడంలేదన్నారు. రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజురీయాంబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మాజీ నాయకులు నర్సిరెడ్డి ,ఐద్వా నాయకురాలు తుమ్మల పద్మ , డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్,పట్టణ కార్యదర్శి నరేష్,ఎస్ఎఫ్ఐ రాష్ట్ర గర్ల్స్ కో కన్వీనర్ కుంచం కావ్య జిల్లా ఉపాధ్యక్షులు రమావత్ లక్ష్మణ్ నాయక్ కుర్ర సైదా, బుడిగవెంకటేష్, కోరే రమేష్, ముస్కు రవీందర్, జగన్ ,వీరన్న ,సాయి, పావని, మౌనిక, స్పందన, రవి, కిరణ్ , సంపత్ నవదీప్, ప్రవీణ్, న్యూమాన్, ఇద్దిరాములు, తదితరులు పాల్గొన్నారు.

పూలకు చవితి శోభ

- మార్కెట్ లో అబ్బురపరుస్తున్న రంగురంగుల పూలు
- ఆకాశాన్ని అంటుతున్న రేటు

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

నల్లగొండ జిల్లా కేంద్రంలోని మార్కెట్‌లు అన్ని పూలతో నిండిపోయాయి. శనివారం వినాయక చవితి సందర్భంగా మార్కెట్లు అన్ని రద్దీగా మారి రంగురంగుల పూలతో అబ్బురపరుస్తున్నాయి. వివాహాలు, వేడుకలు భారీగా లేకున్నా వినాయక చవితి ప్రత్యేక మండపాల అలంకరణ కోసం పూల విక్రయాలు భారీగా పెరిగాయి. దీంతో పూల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. కొనుగోలు దారులతో శుక్రవారం పట్టణంలోని వివిధ ప్రాంతాలు రద్దీగా మారాయి. జాజులు, మల్లెలు, చామంతి, బంతి, గులాబి, ఇలా రకరకాల పూలతో పూల విక్రయాల ప్రాంతాలు సందడిగా మారాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన పూల కొనుగోలుదారులతో నల్లగొండ పట్టణం కిక్కిరిసింది. పండగల సమయంలో



పూల ధరలు ఎక్కువగానే ఉంటాయని, వ్యాపారం కూడా బాగా జరుగుతుందని పలువురు పూల విక్రయ దారులు పేర్కొంటున్నారు.

ప్రస్తుత ధరలు...

ప్రస్తుతం వివిధ రకాల కిలో పూల ధరలు ఈ విధంగా ఉన్నాయి. జాజులు రూ. 1200, చామంతి రూ. 500, మల్లెలు రూ. 1400, బంతి రూ. 100, గులాబి రూ. 300 ధరలు పలుకుతున్నాయి.

నవతెలంగాణ
2
సూర్యాపేట
శనివారం | సెప్టెంబర్ 07, 2024 | www.navatelangana.com

యశోదమ్మ మృతి బాధాకరం



నవతెలంగాణ-మునగాల

మండల కేంద్రానికి చెందిన సీపీఐ(ఎం) సానుభూతి పరురాలు అలుగుబెల్లి యశోదమ్మ మృతి బాధాకరమని పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం మృతురాలి కుటుంబాన్ని సందర్శించి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యశోదమ్మ కుటుంబం దీర్ఘకాలికంగా కమ్యూనిస్టు పార్టీకి సేవలందించారని కొనియాడారు. నిరంతరం పార్టీకి అంకితమై పని చేశారని గుర్తు చేశారు. యశోదమ్మకు ఇద్దరు కుమారులు, కుమార్తె వున్నారు. నివాళులర్పించిన వారిలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు దేవరం వెంకటరెడ్డి, కౌలు రైతుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎస్‌కె.సైదా, మృతురాలి కుమారులు అలుగు బెల్లి అనంత రెడ్డి,అలుగు బెల్లి కరుణాకర్ రెడ్డి, కుమార్తె అనంతుల పద్మ, అల్లుడు అనంతులో ప్రతాప్ రెడ్డి, వున్నారు.

విఘ్నాలన్ని తొలగి.. వెలుగులు నిండాలి

- ప్రజలకు వినాయకచవితి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి



నవతెలంగాణ-సూర్యాపేట

ప్రతి ఒక్కరి జీవితంలో విఘ్నాలన్నీ తొలిగి వెలుగులు నిండాలని.. మహా గణపతి ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షిస్తూ బీఆర్ఎస్ మాజీమంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి ప్రజలందరికీ వినాయకచవితి శుభాకాంక్షలు తెలిపారు. గణేష్ నవరాత్రులు ప్రశాంత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని సూచించారు. ఆ గణనాదుని ఆశీర్వాదంతో ప్రకృతి కరుణించి వాతావరణం అనుకూలించి ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలని కోరారు. కులమతాలకతీతంగా జరుపుకునే వినాయక చవితి నవరాత్రి పూజలు ఫలించి ప్రజల కోరికలు నెరవేరాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.

జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్ష పదవికి తీవ్ర పోటీ

- గెలుపుపై ఎవరి ధీమా వారిదే
- ఆన్లైన్ ద్వారా ఓటింగ్
- ప్రతీ సభ్యుడు ఆరుగురిని ఎన్నుకునే అవకాశం
- ఈ నెల 14న జిల్లా యూత్ కాంగ్రెస్ ఎన్నికలు

నవతెలంగాణ-సూర్యాపేట

సూర్యాపేట జిల్లాలో యూత్ కాంగ్రెస్ ఎన్నికలు మరింత రసవత్తరంగా మారాయి. అధ్యక్ష పదవి కోసం మొత్తం 13 మంది అభ్యర్థులు బరిలో నిలవగా, ప్రధాన కార్యదర్శి పదవి కోసం 22 మంది పోటీ పడుతున్నారు. ఈ సంఖ్యలు చూస్తే, యువ నాయకత్వానికి జిల్లాలో ఎంతటి ప్రాధాన్యం ఉన్నదో అర్థమవుతోంది. ఈ నెల 14న ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ప్రధాన అభ్యర్థుల మధ్య హెూరాహెూరీ పోరు నెలకొనబోతోంది. వారు ఎవరి గెలుపుపై ఎవరికైనా సవాలు విసరకుండా, గెలుపుపై తమకు పూర్తి నమ్మకం ఉందని పేర్కొంటున్నారు. ఈ ఎన్నికలు యువ నాయకత్వంలో కీలకమైన స్థానాన్ని కలిగి ఉండటంతో, అభ్యర్థులు తమ విజయంపై నమ్మకంతో ఉన్నారు. పోటీలో ఉన్న అభ్యర్థులు గత కొన్ని రోజుల నుండే గెలుపు వ్యూహాలను అమలు చేస్తూ షోషల్ మీడియా ద్వారా ప్రచార హెూరు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, పట్టణ స్థాయి పదవులకు చాలా మంది పోటీ పడుతున్నారు. దీంతో యూత్ కాంగ్రెస్ ఎన్నికలు ఉత్కంఠ భరితంగా ఆసక్తిని పెంచుతున్నాయి. జిల్లాతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికలకు ఆన్లైన్ ఓటింగ్ ప్రక్రియ ముమ్మరంగా సాగుతోంది.

అధ్యక్ష పదవికి పోటీదారులు

అధ్యక్ష పదవి కోసం 13 మంది, ప్రధాన కార్యదర్శి పదవి కోసం 22 మంది పోటీ పడుతుండటం వలన ఈ ఎన్నికలు ఉత్కంఠతకు కేంద్ర బిందువుగా మారాయి. తమ తమ ప్రాంతాల్లో యువతకు సమర్థవంతమైన నాయకత్వాన్ని అందించడానికి సిద్ధమవుతున్నారు. సుదీర్ఘ కాలంగా కాంగ్రెస్ పార్టీకి సేవలందిస్తున్న కొంతమంది సీనియర్ యువ నాయకులు ఈ పదవికి పోటీ పడుతున్నారు. వాస్తవానికి ఈ ఎన్నికల్లో విజయం సాధించడం వారి భవిష్యత్ రాజకీయ జీవితానికి కీలకం కాబట్టి, వారి విజయంపై పూర్తి ధీమా వ్యక్తం చేస్తున్నారు.



ఈ క్రమంలో పరిశీలిస్తే.. మాజీమంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి కోటరీ నుండి జిల్లా యూత్ అధ్యక్షుడుగా కౌన్సిలర్ ఎలిమినేటి అభయ్ పోటీ చేస్తున్నారు. ఈయన అసెంబ్లీ ఎన్నికల సమయంలో బీఆర్‌యస్ నుంచి కాంగ్రెస్‌లో చేరి వెంటనే ఒక్కరోజులోనే యూటర్న్ తీసుకొని తిరిగి బీఆర్‌యస్‌లో చేరిన అభయ్ ఇటీవలే మున్సిపల్ చైర్ పర్సన్ అవిశ్వాస సమయంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయం తెల్సిందే. ఇదిలా వుండగా టూరిజం పర్యాటక డెవలప్మెంట్ శాఖ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి వర్గం నుంచి ఫారూఖ్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్ష పదవి కోసం పోటీ పడుతున్నారు.

అభ్యర్థుల మధ్య పోటీ..

దామోదర్ రెడ్డి వర్గం నుంచి జిల్లా ప్రధాన కార్యదర్శిగా మణికంఠ చెరకు పోటీ చేస్తుండగా నియోజకవర్గ అధ్యక్షుడుగా కరిముల్లా బేగ్, పెన్ పహాడ్ అధ్యక్షుడుగా భూక్య శివ నాయక్, సూర్యాపేట మండల అధ్యక్షుడుగా దంతాల నరేష్, చివ్వేంల అధ్యక్షునిగా పఠాన్ నాగుల్ మీరా, ఆత్మకూరు యస్ మండల అధ్యక్షునిగా మల్లెపాక అనిల్ కుమార్, పట్టణ అధ్యక్షునిగా బొడ్డు సాయికృష్ణగౌడ్‌లు పోటీలో వున్నారు. ఇకపోతే రమేష్ రెడ్డి వర్గం నుంచి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడుగా ఫారూఖ్ పోటీ చేస్తుండగా అసెంబ్లీ నియోజకవర్గం అధ్యక్షునిగా రాజబోయిన శ్రీకాంత్, పట్టణ అధ్యక్షునిగా కాసరబోయిన శ్రవణ్ కుమార్‌లు పోటీ చేస్తున్నారు. కాగా రాష్ట్ర అధ్యక్షుడిగా బల్మూరి వెంకట్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నల్లేడ మాధవ్‌లు పోటీలో ఉండగా అనూహ్యంగా వారి స్థానంలో రాష్ట్ర అధ్యక్షునిగా మిట్టపల్లి వెంకటేశ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కొమ్ము జోహార్‌ల పేర్లు తెరపైకి వచ్చాయి. దీంతో ఈ ఎన్నికలు ఉత్కంఠకు దారితీస్తున్నాయి.



ఒక్కో సభ్యుడు ఆరు ఓట్లు వేసే అవకాశం...

యూత్ కాంగ్రెస్లో చేరాలనుకునే వారు ప్లేస్టోర్ నుంచి ఐవైసీ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని సభ్యత్వం తీసుకోవాలి. 18 నుంచి 35 లోపు వయస్సు ఉన్నవారు మాత్రమే యూత్ కాంగ్రెస్ సభ్యత్వానికి అర్హులు. రూ.50 సభ్యత్వ రుసుం చెల్లించి సభ్యత్వం తీసుకోవాలి. ప్రతీ సభ్యుడికి ఓటు హక్కు ఉంటుంది. ప్రతీ సభ్యుడు యూత్ కాంగ్రెస్ రాష్ట్ర, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులను, నియోజకవర్గ, మండల అధ్యక్షులను ఎన్నుకోవడానికి ఓటు వేయాలి.

14 నుంచి ప్రారంభమైన ఓటింగ్ ప్రక్రియ..

రాష్ట్ర, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల, నియోజకవర్గ, మండల అధ్యక్ష పదవుల ఎన్నికకు జూలైలో నామినేషన్ల ప్రక్రియ పూర్తయ్యింది. గత నెల 14 నుంచి ఆన్లైన్ ఓటింగ్ ప్రారంభమైంది. సెప్టెంబరు 14 వరకు (నెల రోజులు) ఓటింగ్ ప్రక్రియ కొనసాగుతుంది.



తీవ్రమైన పోటీ..

జిల్లాలో గతంలో ఎన్నడూ లేనంతగా యూత్ కాంగ్రెస్ పదవుల కోసం నాయకులు పోటీ పడుతున్నారు. జిల్లా అధ్యక్ష స్థానానికి 13 మంది, ప్రధాన కార్యదర్శి పదవి కోసం 22 మంది పోటీ వున్నారు. నియోజక వర్గాల ప్రాతిపదికన జిల్లా ఎన్నికలు నిర్వహిస్తున్నారు. మోత్కూరు, అడ్డగూడూరు మండలాలు యాదాద్రి భువనగిరి జిల్లాలో ఉన్నప్పటికీ తుంగతుర్తి నియోజక వర్గంలో ఉండటంతో ఈ రెండు మండలాల యూత్ కాంగ్రెస్ ఓటర్లు సూర్యాపేట జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి అభ్యర్థులకే ఓటు వేయాల్సి ఉంటుంది. తుంగతుర్తి నియోజక వర్గ అధ్యక్ష పదవికి 36 మంది, మోత్కూరు మండల అధ్యక్ష పదవికి ఆరుగురు పోటీ పడుతున్నట్టు చెబుతున్నారు. ఇదిలావుండగా ఎన్నికల్లో పోటీ చేసి ఓడిన వారికి వారికి వచ్చిన ఓట్లననుసరించి జిల్లా, నియోజకవర్గ, మండల కమిటీల్లో ఉపాధ్య, కార్యదర్శి పదవు లకు ప్రాధాన్యం ఇచ్చే అవకాశం ఉంది. ప్రతీ కమిటీలో ఎస్సీ, ఎస్టీ, మహిళ, మైనార్టీ వారు తప్పకుండా ఉండేలా కమిటీని ఏర్పాటు చేస్తారని యూత్ కాంగ్రెస్ నాయకులు అంటున్నారు.

చివరికి గెలుపు ఎవరిదో చూడాలి, కానీ ప్రతి అభ్యర్థి గెలుపుపై పూర్తి ధీమా వ్యక్తం చేస్తుండటం చూస్తే, పోటీ అతి తీవ్రంగా ఉంటుందని స్పష్టమవుతోంది. యూత్ కాంగ్రెస్ ఎన్నికలు యువతలో జోష్, ఉత్సాహాన్ని పెంచడమే కాకుండా, వారి సమర్థతను నిరూపించుకునే అవకాశం కూడా కల్పించాయి. జిల్లాలో ప్రతీ అభ్యర్థి గెలుపు కోసం ఉధృతంగా ప్రచారం నిర్వహిస్తున్న క్రమంలో ఈ నెల 14న జరిగే ఈ ఎన్నికలు ఎవరి పథకాలు, వ్యూహాలు విజయవంతం చేస్తాయో చూడాలి.

ప్రమాదకరంగా నెమ్మికల్ రహదారి



నవతెలంగాణ-ఆత్మకూరు(ఎస్)

గతవారం మూడు రోజులు భారీగా కురిసిన వర్షాలకు మండలంలోని నెమ్మికల్ గ్రామంలో చెరువు అలుగు పోయడం వలన సూర్యాపేట దంతాలపల్లి రహదారిపై నెమ్మికల్ వద్ద రోడ్డు కొట్టుకుపోయి గుంతలు ఎర్పడ్డాయి. ప్రధాన రహదారి కావడంతో నిత్యం ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉంటుంది. ఈ గుంతలతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇరువైపులా నీరు ఉండడంతో రోడ్డుపై ఒక వాహనం వస్తే మరొక వాహనం వెళ్లే పరిస్థితి లేదు. రాత్రిపూట కనీసం అక్కడ వెలుతురు కూడా లేకపోవడంతో వాహనదారులకు గుంతలు కనపడక ప్రమాదానికి గురవుతున్నారు. ప్రమాదకరంగా ఉన్న గుంతలపై ఇలాంటి మరమ్మత్తులు చేయలేదు. గుంతల వద్ద ఎలాంటి గుర్తులు కూడా పెట్టలేదు. ఇప్పటికైనా ఆర్అండ్ బీ అధికారులు పట్టించుకోని రహదారికి మరమ్మతులు చేయించి ప్రమాదాలు జరగకుండా చూడాలని వాహనదారులు కోరుకున్నారు.

ఎకరాకు రూ.30 వేల నష్టపరిహారం అందించాలి

నవతెలంగాణ-చిలుకూరు

ఎకరాకు రూ.30 వేల నష్టపరిహారం రైతులకు అందించాలని సీపీఐ(ఎం), రైతు సంఘం మండల అధ్యక్షులు లింగయ్య అన్నారు. శుక్రవారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో మండలంలోని పలు గ్రామాలలో వరదలో కొట్టుకుపోయిన పంట పొలాలను పరిశీలన చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాగర్ ఎడమ కాలవ చెరువులు తెగిపోవడంతో పంట కొట్టుకుపోవడం వలన భారీ ఎత్తున పంట నష్టం జరిగినదని వారిని అంచనా వేసి వెంటనే రైతులను ఆదుకోవాలని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు వందలో 50శాతం మందికి మాత్రమే రుణమాఫీ కాగా మిగతా వారికి కాకపోవడం వలన అప్పులు చేసి పెట్టుబడి పెట్టడం వలన రైతులు తీవ్రమైన సంక్షోభానికి గురయ్యారు అన్నారు ప్రభుత్వము అధికారులు ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి ఎకరానికి 30 వేల రూపాయలు నష్టపరిహారం అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి నాగాటి రాములు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నారసాని వెంకటేశ్వర్లు వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు పిల్లి వీరమల్లు బత్తిని వెంకటయ్య కిరణ్ బుడిగ సైదులు వీరబాబు లింగయ్య పాల్గొన్నారు.



యాజమాన్య పద్ధతులు పాటించాలి



నవతెలంగాణ-మునగాల

పత్తి పంటలో సమగ్ర యాజమాన్య పద్ధతులను పాటించాలని కె.వి.కె గడ్డిపల్లి శాస్త్రవేత్త ఏ.కిరణ్ తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని నరసింహుల గూడెం, రేపాల గ్రామాలలో పత్తి పంటలను పరిశీలించారు. పత్తిలో రసం పీల్చే పురుగు పెనుబంక, పచ్చదోమ, తామరపురుగు ఆశించినట్లు తెలిపారు. తెగులు నివారణకు ఇమిడా క్లోప్రిడ్ 0.3 మి.లీ లేదా అసిటామిప్రిడ్ 0.2 గ్రా లీటరు నీ టికి లేదా అసిఫేటే 1.5 గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకో వాలని సూచించారు. ప్రత్తి పంటలో వివిధ రకాల పోషకాల నివార ణకి నీటిలో కరిగే ఎరువులయిన (19:19:19) లేదా మల్టీ-కే (13:00:45) లేదా యూరియా 10 గ్రా. మరియు సుక్ష్మ పోషకాలు ఐదు గ్రాములు లీటరు నీటికి కలి పి వారం రోజుల వ్యవధిలో రెండు సార్లు పంటలపై పిచికారి చేసుకోవాలన్నారు. పూత పిందె రాలకుండా ప్లానోఫిక్స్ 1ఎంఎల్‌ని5 లీటర్ల నీటిలో కలిపి వాడుకోవాలన్నారు. అదే విధంగా లింగాకర్షణ బుట్టల ద్వారా గులాబి రంగు పురుగును నియంత్రించవచ్చన్నారు. అధిక వర్షాలకు వివిధ పంటల్లో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కెవికే శాస్త్రవేత్త ఏ.కిరణ్, క్షేత్ర సహాయకుడు జి.సంతోష్, రైతులు బండారు వెంక టేశ్వర్లు, నంద్యాల వెంకటరెడ్డి, మొగిలిచెర్ల పరశరాములు, అంకుర్ మార్కెటింగ్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ శ్రీహరి పాల్గొన్నారు.

నవసమాజ నిర్మాణంలో జర్నలిస్టుల పాత్ర కీలకం


- వాసవి క్లబ్ వైస్ గవర్నర్ విజయలక్ష్మి



నవతెలంగాణ-నేరేడుచర్ల

నవసమాజ నిర్మాణంలో జర్నలిస్టుల పాత్ర అత్యంత కీలకమని వాసవి క్లబ్ వైస్ గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి పేర్కొన్నారు. వాసవి క్లబ్ వ్యవస్థాపకులు కల్వకుంట్ల చంద్రశేఖర్ గుప్తా జయంతి వారోత్సవాలలో భాగంగా శు క్రవారం రైస్ మిల్లర్స్ అసోసియేషన్ బిల్డింగ్ ఆవరణలో నిర్వహించిన జర్నలిస్టు డే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై స్థానిక పాత్రికేయులను శాలువాలతో మెమెంటోలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడారు. సమాజంలో జరుగుతున్న అవినీతి అక్రమాలను ఎండగడుతూ ప్రజలను చైతన్య పరచడంలో బాధ్యతాయుతంగా స్వచ్ఛందంగా సేవలు అందిస్తున్నారని కొనియాడారు. వాసవీ, వనితా క్లబ్బులు చేపడుతున్న సేవా కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో జర్నలిస్టుల సహకారం మరువలేమన్నారు. కార్యక్రమంలో వాసవీ క్లబ్ జోన్ చైర్మన్ లు కొత్తా లక్ష్మణ్, రాచకొండ శ్రీనివాసరావు , వీరవల్లి శ్రీలత, వాసవీ, వనితా క్లబ్ అధ్యక్షులు గెల్లి లక్ష్మీనరసింహారావు, గెల్లి లక్ష్మీ ప్రసన్న,ప్రధాన కార్యదర్శులు జూలూరు అశోక్, గరిణె జ్యోతి, కోశాధికారులు తాళ్లూరి శ్రీనివాస్, చెరుకు కవిత, సోమప్ప ఆలయ కమిటీ చైర్మన్ చిత్తూరు సత్యనారాయణ, క్లబ్ సభ్యులు గోళ్ళ సుధాకర్, మురారి శెట్టి రమేష్, తడకమళ్ళ పరమేశం,చందా కిషన్, పోతుగంటి సత్యనారాయణ పాల్గొన్నారు.

సమాజ సేవలో స్త్రీలు ముందుంటారు



- సెంటినరీ బాప్టిస్ట్ చర్చ్ స్త్రీల సమాజం అధ్యక్షురాలు పెదపంగు కవిత
- వరద బాధితులకు నిత్యావసర సరుకులు సరఫరా

నవతెలంగాణ-సూర్యాపేట

సమాజ సేవలో స్త్రీలు ముందు వరుసలో ఉంటారని సెంటినరీ బాప్టిస్ట్ చర్చ్ స్త్రీల సమాజం అధ్యక్షురాలు పెదపంగు కవిత, సంఘకాపరి ప్రభుదాస్‌లు అన్నారు. ఖమ్మం నగరంలోని వరద బాధితులకు శుక్రవారం స్థానిక చర్చి నుండి ఖమ్మంలోని వరద బాధితుల కుటుంబాలకు నిత్యావసర వంట సామగ్రిని అందజేసేందుకు తరలి వెళుతున్న వాహనాలను వారు ప్రారంభించి మాట్లాడారు. వరద ప్రభావంతో సర్వం కోల్పోయిన ప్రజలకు తమ వంతు సహాయంగా 100 కుటుంబాలకు వారం రోజులకు సరిపోను వంట సామాగ్రిని అందజేస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ మానవతా దృక్పథంతో వరద బాధితులకు తమవంతు సహాయాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సెంటినరీ బాప్టిస్ట్ చర్చి అధ్యక్షుడు జాన్ సుమిత్ర, కోశాధికారి పి.హుబర్ట్, మత్రి పోలేనెస్, వల్దాస్ ఉపేందర్, శ్రీనివాస్, సెంటినరీ బాప్టిస్ట్ స్త్రీల సమాజం ఉపాధ్యక్షురాలు బొజ్జ విజయ సైమన్, కార్యదర్శి సువార్త రత్నం, సహాయ కార్యదర్శి వల్దాస్ అరుణ, కోశాధికారి తులసి జఫన్య, ఆదరణ ప్రాజెక్టు లీడర్ జి శాంత, బైబిల్ ఉమెన్స్ జలగం ఎలిజిబెత్, కొండ రాణి, గోగుల కలమ్మ దైద రమణ, చర్చి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మాజీ జెడ్పీటీసీ కృష్ణకుమారి మృతి



నవతెలంగాణ-కోదాడరూరల్

మాజీ జెడ్పీటీసీ మందలపు కృష్ణకుమారి అనారోగ్యంతో ఆకస్మికంగా శుక్రవారం మృతి చెందారు. ఈ సందర్భంగా ఆమె మృతికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి, మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని ప్రమీల రమేష్, పలువురు నాయకులు సంతాపం వ్యక్తం చేసారు. కుటుంబ సభ్యులకు ప్రగఢ సానుభూతిని తెలిపారు.

అంగన్వాడీ కేంద్రాల్లో పోషణ అభియాన్ మేళా

నవతెలంగాణ-నేరేడుచర్ల



పోషణ అభియాన్‌లో భాగంగా మండలంలో దిర్శించర్ల గ్రామంలోని మూడు అంగన్వాడీ కేంద్రాలలో పోషణ మేళ నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్లు మాట్లాడుతూ పోషకాహారం ఆకుకూరలు, పండ్లు, అంగన్వాడిలో లభించే గుడ్లు,పప్పు, పాలు, అంగన్వాడీలలో గర్భిణీ స్త్రీలు బాలింతలు, పోషకాహారం, తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు ఎలిజిబెత్, వెంకటరమణ, చంద్రకళ, ఏఎన్ఎం లీలా,ఆశ వర్కర్ నాగేంద్రమ్మ, భార్య తన గర్భిణులు పాల్గొన్నారు.

మానసిక ఆరోగ్యంపై అవగాహనా సదస్సు

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని అనంతారం ఆదర్శ పాఠశాలలో గురువారం విద్యార్థులకు మానసిక ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్త్ ఎడ్యుకేటర్ విమల మాట్లాడుతూ ఆరోగ్యం అనగా మానసికంగా, శారీరకంగా, ఆర్థికంగా, సామాజికంగా బాగుండడమే ఆరోగ్యం అని చెప్పారు. విద్యార్థులు మానసికంగా ఆందోళన చెందకుండా యోగా, ధ్యానం లాంటివి చేయాలన్నారు. యుక్త వయసులో ఎలాంటి మానసిక ఆందోళనకు గురి కావద్దని విద్యార్థులను ఉద్దేశించి చెప్పారు. మోడల్ స్కూల్ వేముల బాలరాజు మాట్లాడుతూ యువత మద్యం, డ్రగ్స్ వంటి చెడు వ్యసనాల బారిన పడకుండా సత్ప్రవర్తనతో ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ వేముల బాలరాజు, ఆరోగ్య సిబ్బంది కలమ్మ,బేబీ, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



**మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి
కొత్తగూడెం
ఒ.యస్. నెం. 131/2023**

బిట్వీన్:
పొట్లూరి పద్మావతి .....వాది
మరియు
గద్దం సత్యమ్మ మరియు ఇతరులు
.... ప్రతివాదులు

టు,
డి4) బందారు సాయి, తండ్రి : రవి, వయస్సు : 21 సం.లు, వృత్తి : స్టూడెంట్, నివాసం : ఇ.నెం. 6-11, అన్నారం పట్టణం, తుంగతుర్తి మండలం, సూర్యాపేట జిల్లా.
డి5) బందారు స్వప్న, తండ్రి : రవి, వయస్సు: 20 సం.లు, వృత్తి : స్టూడెంట్, నివాసం : ఇ.నెం. 6-11, అన్నారం పట్టణం, తుంగతుర్తి మండలం, సూర్యాపేట జిల్లా.
డి7) కుంచేన సువర్ణ, భర్త : వేణు, వయస్సు : 36 సం.లు, వృత్తి : టైలర్, నివాసం : 1-85, హనుమాన్ టెంపుల్ ఎదురుగా, బికుమళ్ళ రోడ్డు, మాచనపల్లి గ్రామం, నూతనకల్ మండలం, సూర్యాపేట జిల్లా., తెలంగాణ

పైన తెలిపిన ప్రతివాదులకు తెలియజేయునది ఏమనగా! పైన తెలిపిన సదరు దావా సందు మీ హాజరు నిమిత్తం ది. 27-09-2024న ఉ.గం. 10.30 ని॥లకు వాయిదా ఉన్నది. మీరు స్వయంగా గాని, మీ న్యాయవాది ద్వారా గాని పైన తెలిపిన కోర్టు నందు హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకోగలరు. లేనిచో మీ పరోక్షములో తీర్మానించబడునని తెలియజేయడమైనది.

// కోర్టు వారి అనుమతితో //

జి.వి ప్రసాద్
ఎస్.డి జీవుల్ హుస్సేన్
ఎస్‌కె.సలీమియా
జి. సవిత
న్యాయవాదులు,
కొత్తగూడెం.

కొత్తగూడెం
ది.6-9-2024

సీజనల్ వ్యాధుల నుండి ప్రజలను కాపాడాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు



నవతెలంగాణ-సూర్యాపేట

గతవారం రోజుల నుండి రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న వర్షాలకు ప్రబలుతున్న సీజనల్ అంటూ వ్యాధుల నుండి ప్రజలను కాపాడాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు ఎం.రాంబాబు అధ్యక్షన జరిగిన జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇప్పటికే తెలంగాణాలో డెంగ్యూ, మలేరియా, లాంటి విష జ్వరాలు వచ్చి అనేక గ్రామాలు మంచాన పడ్డారని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వ వైద్యశాలలో వసతులు లేక ప్రయివేటు హాస్పిటల్‌లో ప్రతీ కుటుంబము లక్షల్లో ఖర్చు చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రయివేటు హాస్పిటల్‌లో వైద్య పరీక్షలతో అదనపు భారం పడుతుందన్నారు. జిల్లాలో ఇప్పటికే విషజ్వరాలతో పళ్లెలు, పట్టణాలలో ప్రజలు అల్లాడుతున్నారని పేర్కొన్నారు. వెంటనే హెల్త్ ఎమర్జెన్సీని ప్రకటించాలని ఆయన డిమాండు చేశారు. ఈ సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శి చెరుకు యాకలక్ష్మీ, ఉపాధ్యక్షుడు శీలం శ్రీను, సోమపంగి రాధ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నేడు కొలువుదీరనున్న గణపయ్య

నవతెలంగాణ-తిరుమలగిరి



గణేష్ నవరాత్రులకు తిరుమలగిరి మండలం ముస్తాబయింది. నేడు(శనివారం) వినాయక చవితిని పురస్కరించుకొని జిల్లా మరియు మండల వ్యాప్తంగా గణనాథులు కొలువుదీరనున్నారు. మండలంలో మొత్తం మున్సిపాలిటీ పరిధి మరియు గ్రామాలలో దాదాపు 100 నుండి 120 వినాయక మండపాలను ఏర్పాటు చేస్తున్నారని ఎస్సై సురేష్ తెలిపారు. ఇప్పటికే గణేష్ మండల కమిటీ ఆధ్వర్యంలో మండపాలు సిద్ధం చేశారు. మండపాలను అలంకరించి విద్యుత్ దీపాలు ఏర్పాటు చేశారు. వివిధ ఆకృతుల్లో చేపట్టిన నిర్మాణాలతో మండపాలు ఆకట్టుకుంటున్నాయి. శుక్రవారం ఉదయం నుంచే భారీ విగ్రహాలను కొనుగోలు చేసి వాహనాల్లో మండపాలకు తరలించారు. శనివారం చవితి పూజలు నిర్వహించి నవరాత్రి ఉత్సవాలను ప్రారంభిస్తారు. నవరాత్రులను పురస్కరించుకుని మార్కెట్లో సందడి వాతావరణం నెలకొంది. పలువురు ఒకరోజు ముందుగానే వినాయక విగ్రహాలు పూజ సామాగ్రి కొనుగోలు చేస్తూ కనిపించారు. వివిధ సంస్థల ఆధ్వర్యంలో మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు. పర్యావరణం పై ప్రజల్లో చైతన్యం పెరిగిన నేపథ్యంలో చాలా మంది మట్టి గణపతులను ప్రతిష్ఠించేందుకు ఉత్సాహం చూపించడం విశేషం. గణేష్ మండపాలు ఏర్పాటుకు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని, మరియు నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు పోలీస్ శాఖ అధికారులు ఎస్సై సురేష్ తెలిపారు. ఒక్కో మండపానికి ఒకరిని నియమిస్తు ప్రతి 10 గణేష్ మండపాలకు క్లస్టర్ ఏర్పాటు చేశామని తెలిపారు. కానిస్టేబుల్, హెూంగార్డులను నియమించి పెట్రోలింగ్ నిర్వహిస్తూ పరిస్థితులను పరివేక్షించేలా ఆదేశాలు జారీ చేశామని తెలిపారు.

బైరు మల్లయ్య ఆశయాలను కొనసాగిస్తాం

- కల్లు గీత కార్మిక సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి మడ్డి అంజిబాబు

నవతెలంగాణ-పెన్‌పహాడ్

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షులు, స్వతంత్ర సమరయోధులు అమరజీవి బైరు మల్లయ్య ఆశయాలను కొనసాగిస్తామని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మడ్డి అంజిబాబు అన్నారు. మండలంలోని చీదెళ్ళ గ్రామంలో కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో బైరు మల్లయ్య నాలుగో వర్ధంతిని సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కల్లుగీత సంఘం రక్షణ, అభివృద్ధి, కల్లు గీత కార్మికుల సంక్షేమ కోసం నిరంతరం పనిచేస్తున్న కల్లు గీత కార్మిక సంఘం ఉద్యమ నిర్మాతల్లో ఒకరైన బైరుమల్లయ్య ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులుగా నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శిగా అనేక గీత కార్మిక ఉద్యమాలను నిర్వహించి కల్లుగీత కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం తన జీవితాంతం పరితపించిన వ్యక్తి అని కొనియాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పది సంవత్సరాల గడిచినా లక్షల కోట్ల బడ్జెట్ ఉన్నప్పటికీ గీత కార్మికుల సంక్షేమానికి అధిక మొత్తంలో నిధులు కేటాయించకపోవడం బాధాకరమైన విషయమని అన్నారు. ఇప్పటికైనా కల్లుగీత కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం, అభివృద్ధి సంక్షేమ కోసం నిధుల విడుదల చేసేలా మహనీయులు చూపిన పోరాట స్ఫూర్తితో ఉద్యమించల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం సొసైటీ అధ్యక్షులు దొంతగాని రాంబాబు, తుమ్మల శ్రీనువాసు, గుడుపూరి వీరయ్య, సురభి వెంకటేశం, గుడిపురి అంజయ్య, తొండల గోపయ్య, పెద్ద మామిడి పరుశురాములు, సొంటి శ్రీను, దేశగాని సోమయ్య, దేశగాని రాజీవ్ గాంధీ, గుడుపూరి సత్యనారాయణ, కీర్తి శీను, తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రి భువనగిరి
శనివారం | సెప్టెంబర్ 07, 2024 | www.navatelangana.com

ఉపాధ్యాయులు పోరెడ్డి రంగయ్యకు ఘనసన్మానం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

టీచర్స్ డే సందర్భంగా గురు పూజోత్సవ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టరేట్‌లో కార్యక్రమానికి వ్యాఖ్యాతగా జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు పోరెడ్డి రంగయ్య వ్యవహరించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథి తెలంగాణ ప్రభుత్వ విప్,ఆలేరు ఎంఎల్ఏ బీర్ల ఐలయ్య ముఖ్యఅతిథిగా హాజరై కలెక్టర్ హనుమంత్ కే జెండగేతో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, భువనగిరి మున్సిపల్ చైర్మెన్ పోతంశెట్టి వేంకటేశ్వర్లు, అడిషనల్ కలెక్టర్లు బెన్‌షాలోమ్, గంగాధర్, డీఈవో నర్సింహ తదితరులు పాల్గొన్నారు.



విద్యాజ్యోతి హైస్కూల్‌లో గురుపూజోత్సవం

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

భువనగిరి పట్టణ శివారులోని రాయగిరి లో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా గురుపూజోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాఠశాల ప్రిన్సిపాల్ బ్రదర్ వర్గీస్, ఫాదర్ పీటర్‌థామస్ హాజరై మాట్లాడారు.దేశానికి ఉపాధ్యాయులు వెన్నుముక్క లాంటివారన్నారు.భావితరాలను తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. నాలుగు గోడల మధ్య ప్రపంచంలో జరుగుతున్న విషయాలను తెలిపే శక్తి ఉపాధ్యాయులకు మాత్రమే ఉందన్నారు. కాగా పాఠశాలవిద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి విద్యార్థులకు విద్యాబోధన చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



గోదావరి జలాలు సాధించేందుకు పోరాడుదాం

- మూసీ ప్రక్షాళన-గోదావరి జలాల సాధన వేదిక జిల్లా కన్వీనర్ మాటూరి బాలరాజుగౌడ్

నవతెలంగాణ-వలిగొండ

మూసీ ప్రక్షాళన బునాది గాని,భీమలింగం కాలువల ద్వారా గోదావరి జలాల సాధనకై పెద్దఎత్తున పోరాటాలు నిర్వహించాలని,ఆ పోరాటాల్లో మూసీ పరివాహక ప్రాంత ప్రజలందరూ భాగస్వాములు కావాలని మూసీ ప్రక్షాళన-గోదావరి జలాల సాధన వేదిక జిల్లా కన్వీనర్ మాటూరు బాలరాజు పిలుపునిచ్చారు.శుక్రవారంవలిగొండ మండలకేంద్రంలో వ్యవసాయ మార్కెట్ యార్డు ప్రాంగణంలో మూసీ ప్రక్షాళన-గోదావరి జలాల సాధన వేదిక జిల్లా కో-కన్వీనర్ సిర్పంగి స్వామి అధ్యతన జరిగిన ప్రాంతీయ సదస్సులో ఆయన మాట్లాడారు.30 ఏండ్ల కింద స్వచ్ఛమైన నీరందించిన మూసీ నేడు హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో నుండి వెలువడిన మానవ వ్యర్థాలు,పారిశ్రామిక వ్యర్థ పదార్థాల వల్ల విష కాలుష్యంగా మారిందన్నారు.ఈ ప్రాంతంలో ఉన్న గ్రామాల ప్రజలు వివిధ అనారోగ్యాలకు గురై అనేక కొత్త జబ్బులు వస్తున్నాయన్నారు.మూసీ ప్రక్షాళన కోసం ప్రభుత్వం వెంటనే నిధులు కేటాయించి ప్రజల ప్రాణాలను కాపాడాలని డిమాండ్ చేశారు.పరిశ్రమల నుండి వెలుబడుతున్న రసాయనపదార్థాలను నిలిపివేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.వ్యర్థ పదార్థాలను మూసీలో కలుపుతున్న పరిశ్రమలయాజమాన్యంపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.మూసీ పరివాహక ప్రాంతంగా ఉన్న ఈ ప్రాంతంలోని బునాదిగాని భీమలింగం కాల్వల మరమ్మత్తులకై రూ.260 కోట్లను వెంటనే విడుదల చేయాలని కోరారు. కాళేశ్వరం కాలువకు సంబంధించిన కెనాల్‌కు తూములను ఏర్పాటు చేసి బునాదిగాని భీమ లింగం కాల్వల ద్వారా ఈ ప్రాంత ప్రజలకు రైతులకు గోదావరి జలాలను అందించాలని పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.జిల్లా గౌరవ సలహాదారులు ఎండి జహంగీర్,బట్టు రామచంద్రయ్యలు మాట్లాడుతూ 20 దశాబ్దాలు గడుస్తున్నా చిన్న నీటి వనరులైన బునాది గాని కాలువ పూర్తి చేయలేకపోయారని విమర్శించారు.వెంటనే కాల్వ 34 కిలోమీటర్ల పెండింగ్ పనులను పూర్తి చేయాలని,కాలువ ద్వారా రైతాంగానికి వెంటనే సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు.మూసీ ప్రక్షాళన కోసం జరుగుతున్న పోరాటంలో ప్రజలందరూ స్వచ్ఛందంగా పాల్గొనాలని,గోదావరి జలాల సాధన కోసం ఐక్య పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. మూసీ ప్రక్షాళన-గోదావరి జలాల సాధన వేదిక వలిగొండ మండల కమిటీని 21 మందితో ఎన్నుకున్నారు.మండల కన్వీనర్‌గా మద్దెల రాజయ్య ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో జిల్లా కో-కన్వీనర్‌లు కొండమడుగు నర్సింహ,కల్లూరి మల్లేశం, మేక అశోక్‌రెడ్డి,రైతుసంఘం జిల్లా సహాయకార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి,జిల్లా నాయకులు మద్దెల రాజయ్య,దయ్యాల నర్సింహ,గడ్డం వెంకటేష్,గుండు వెంకట్నర్సు,గాడి శ్రీనివాస్,వేములభిక్షం,తుర్కపల్లి సురేందర్,శ్రీశైలంరెడ్డి,గాజుల ఆంజనేయులు, వాకిటి వెంకట్‌రెడ్డి, కవిడేసురేష్, కల్లూరి ముత్యాలు,తదితరులు పాల్గొన్నారు.



విషజ్వరాలతో వణుకుతున్న ఆలేరు పట్టణ ప్రజలు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

పట్టణ ప్రజల విషజ్వరాలతో మనకు ఉన్నారని,ప్రజల ఆరోగ్యసమస్యలను తీర్చే స్థాయిలో ఆలేరు ప్రభుత్వాస్పత్రి మున్సిపల్ చైర్మెన్ వస్పరి శంకరయ్య టూర్లలో షికారు కొడుతున్నరని సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి ఎంఏ ఇక్బాల్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పట్టణంలో అస్తవ్యస్తంగా ఉన్న మురుగు కాలువలతో పట్టణంలోని అన్ని వార్డులలో పారిశుధ్యం అస్తవ్యస్తంగా తయారైందని విమర్శించారు.మున్సిపల్ పాలకవర్గం వర్షాకాలం ముందస్తుగా తీసుకోవాల్సిన చర్యలలో విఫలమైందని పేర్కొన్నారు.ప్రభుత్వాస్పత్రిలో లక్షలాది రూపాయలు వెచ్చించి పరీక్షా సామగ్రి ఉన్నప్పటికీ టెక్నీషియన్ లేకపోవడం వలన నిరుపయోగంగా ఉందన్నారు.ఎక్స్ రే తీసే పరిస్థితి లేదని వాపోయారు.పట్టణంలో మురుగు కాలువలను శుభ్రం చేసి బ్లీచింగ్, దోమలకు ఫాగింగ్ చేయడంతో పాటుగా అన్ని మున్సిపల్ వార్డులలో మెడికల్ క్యాంపులు నిర్వహించాలని డిమాండ్ చేశారు.ప్రకటన విడుదల చేసిన వారిలో సీపీఐ(ఎం) పట్టణ నాయకులు మొరిగాడి రమేశ్, తాళ్లపల్లి గణేష్, కాసుల నరేష్, భువనగిరి గణేష్,వడ్డేమాన్ బాలరాజు,వడ్డేమాన్ విప్లవ్ తదితరులు ఉన్నారు.

మట్టి వినాయకునితో పర్యావరణాన్ని పరిరక్షించాలి

నవతెలంగాణ-భువనగిరి

వినాయక చవితిని పురస్కరించుకొని పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రజలందరూ మట్టి వినాయకుని మాత్రమే పూజించే విధంగా ప్రజలకు అవగాహన నిమిత్తం మట్టి వినాయక ప్రతిమలను భువనగిరి పురపాలక సంఘం పంపిణీ చేయడం సంతోషకరమని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి పేర్కొన్నారు శుక్రవారం మున్సిపల్ ఆధ్వర్యంలో సుమారు 3000 వినాయక ప్రతిమలను పట్టణంలో పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు.పర్యావరణ నష్టం వల్ల ప్రజలకు ప్రస్తుతంతో పాటు రాబోయే తరాలకు పెద్దఎత్తున ఇబ్బందులు ప్రమాదాలు జరుగుతా యన్నారు.దీనిపై ప్రజలు పూర్తిస్థాయిలో అవగాహన చేసుకోవాలని కోరారు.చైర్మెన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రతి వార్డుకు 50 మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పి.రామాంజులరెడ్డి, వార్డు సభ్యులు, కోఆప్షన్ సభ్యులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.


భువనగిరిలో..

సంస్థాన్‌నారాయణపురం: మండలకేంద్రంలో సహస్ర వేదిక్ సేవా సమితి ఆధ్వర్యంలో వినాయక చవితి సందర్భంగా మట్టి వినాయక ప్రతిమల పంపిణీ చేశారు.పర్యావరణ పరిరక్షణ కోసం సహజ సిద్ధమైన మట్టి ప్రతిమలను కొన్నేండ్లుగా దాత కళ్లెం విజయ్ రెడ్డి సహకారంతో పంచుతున్నారు.ఈ కార్యక్రమంలో సహస్ర వేదిక సేవాసమితి ఫౌండర్ ఉప్పాగుల గిరిబాబు,వివేకానంద యువ కేంద్ర మాజీ అధ్యక్షుడు రాసాల యాదయ్యసాగర్‌సేవా సమితి నిర్వాహకుడు కొగూరి శ్రవణ్‌కుమార్, గొలిరి యాదగిరిసాగర్,బద్దంయాదయ్య, గొల్లూరి యశ్వంత్, శికిలమెట్ల వెంకటేష్, ఇడుకుల్ల సురక్షితం,గట్టు జగన్నాధం,పొట్ట యాదగిరి బద్దం శివ ప్రసాద్, రాపర్తి నవనీత్, వీరామల్ల ఓంకార్, బైకాని నరేందర్,బద్దం శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

గీత కార్మికుల సమస్యలపై రాజీలేని పోరాటాలు చేసిన బైరు మల్లయ్య

- కల్లుగీత కార్మికసంఘం జిల్లా అధ్యక్షులు రాగీరు కిష్టయ్య

నవతెలంగాణ-చౌటుప్పల్

కల్లుగీత కార్మికుల సమస్యలపై బైరు మల్లయ్య రాజీలేని పోరాటాలు నిర్వహించారని తెలంగాణ కల్లుగీత కార్మికసంఘం జిల్లా అధ్యక్షులు రాగీరు కిష్టయ్య తెలిపారు. శుక్రవారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని కందాల రంగారెడ్డి స్మారక భవనంలో ఆ సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో అమరజీవి బైరు మల్లయ్య 4వ వర్థంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళు లర్పించారు. అనంతరం కిష్టయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బైరు మల్లయ్యను ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. నందనంలో నీరా ప్రాజెక్టును ప్రారంభించి, గీత కార్మికులకు ఉపాధి కల్పించాలని డిమాండ్‌చేశారు. గీత కార్మికులందరికి కాటమయ్య రక్షణ కిట్లు పంపిణీచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల లక్ష్మయ్య, మండలకార్యదర్శి అంతటి అశోక్, ఉపాధ్యక్షులు మల్లెగోని లక్ష్మయ్య, సీపీఐ(ఎం) మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ గోపగోని లక్ష్మణ్, గంగదేవి సైదులు, పల్లె మధుకృష్ణ, శివకుమార్, ఉప్పాగుల వెంకటేశం, శ్రీను, రమేశ్, బద్దం అంజయ్య, భావండ్లపల్లి స్వామి, బత్తుల రమేశ్, స్వామి, వల్లందాసు సతీశ్, బొంగు శంకరయ్య పాల్గొన్నారు.



అధికారిక లాంఛనాలతో జిట్టా అంత్యక్రియలు నిర్వహించాలని ఆందోళన

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

తెలంగాణ ఉద్యమ నేత, బీఆర్.ఎస్ రాష్ట్ర నాయకులు జిట్టా బాలకృష్ణారెడ్డి అంత్యక్రియలకు శుక్రవారం రాజకీయ ముఖ్యుల రాకతో భువనగిరి జనసంద్రంగా మారింది. జిట్టా అభిమానులు బాలకృష్ణారెడ్డి అంత్యక్రియలను అధికారిక లాంఛనాలతో నిర్వహించాలని కోరుతూ ముగ్దుంపల్లి ఫామ్ హౌస్ వద్ద ఆందోళన నిర్వహించారు. జిట్టా బాలకృష్ణారెడ్డి మృతితో అభిమానులు భారీ ఎత్తున రాష్ట్రవ్యాప్తంగా భువనగిరి శివారులోని ముగ్ధంపల్లి రోడ్డులో గల ఫామ్ హౌస్‌కు చేరుకున్నారు.కళాకారులు ఎండి జహంగీర్ ఆధ్వర్యంలో బాలకృష్ణారెడ్డిపై తెలంగాణ ఉద్యమ పాటలు పాడుతూ ఉద్యమంలో ఆయన పాల్గొన్న తీరును పాడి వినిపించారు. అభిమానులు అందరూ కంటతడి పెట్టడంతో భువనగిరి మొత్తం శోకసముద్రంలో మునిగిపోయింది. స్వగ్రామం బొమ్మాయిపల్లి గ్రామం కావడంతో ఆ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.జనం ముగ్గింపల్లి రోడ్డు నుంచి బొమ్మాయిపల్లి గ్రామానికి ర్యాలీగా బయలుదేరి, ఆ గ్రామంలోని శ్మశానవాటికలో ఆయన అంత్యక్రియలు నిర్వహించారు.



ఇబ్బందులు పడ్డ ట్రాఫిక్ పోలీసులు...

ఉద్యమ నేత కావడంతో జిట్టా బాలకృష్ణారెడ్డిని చూడడానికి రాష్ట్ర నలుమూలల నుంచి పెద్దఎత్తున అభిమానులు, ప్రముఖులు తరలిరావడంతో ఆ మార్గం గుండా వెళ్లి ప్రయాణికులు కోసం ట్రాఫిక్‌లో మళ్ళించే క్రమంలో ట్రాఫిక్ పోలీసులు ఇబ్బంది పడ్డారు.

గ్రామాభివృద్ధికి నిధులు కేటాయించాలి

నవతెలంగాణ-బొమ్మలరామారం

మండలంలోని తిమ్మాపూర్ గ్రామ ప్రజలు ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యను, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం వారు తిమ్మాపూర్ గ్రామం నుండి లక్ష్మాపూర్ గ్రామం వరకు బీటీ రోడ్డు కొత్తది మంజూరు చేయాలని కోరారు.పదేండ్లుగా రోడ్డు పూర్తిగా ధ్వంసం కావడంతో అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. ప్రజా ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం నిర్మితమైన ప్రభుత్వంలో కొత్త రోడ్డును మంజూరు చేయాలని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యను కోరారు. అలాగే సికింద్రాబాద్ నుండి తిమ్మాపూర్‌కు వచ్చే కంటోన్మెంట్ డిపో, హకీంపేట్ డిపోల బస్సు సర్వీసులను రోడ్డు కారణంగా నిలిపి వేశారని వాటిని మళ్లీ పునరుద్ధరించాలని కోరడంతో ప్రభుత్వవిప్‌ను డిపో మేనేజర్‌తో మాట్లాడారు. డిపో మేనేజర్ స్పందించి వెంటనే బస్సు సర్వీసులను కొనసాగిస్తామని చెప్పారు.తిమ్మాపూర్ గ్రామానికి త్వరలోనే బీటీరోడ్డు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు.ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆధ్వర్యంలో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసి బస్సు సౌకర్యాలు పెంచాలని కోరడంతో మంత్రి సానుకూలంగా స్పందించారన్నారు..గ్రామ పంచాయతీ అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయాలని మంత్రి సీతక్కను కోరగా సానుకూలంగా స్పందించారన్నారు.ఈ కార్యక్రమంలో మండల షిపెర్‌మెన్ కమిటీ చైర్మెన్, కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు కాశమైన కనకరాజు మండల నాయకులు వెంకటేష్,మహేష్, కనకరాజు, సాయికిరణ్,కృష్ణ, రవి, భాస్కర్, రవి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవా ఆధ్వర్యంలో శుక్రవారం చౌటుప్పల్‌లోని ప్రియాంక హాస్పిటల్ డాక్టర్ శ్వేత ప్రియాంక, మేనేజింగ్ డైరెక్టర్ సుధీర్, సుధ చిన్న పిల్లల ఆస్పత్రి అండ్ దంత వైద్యశాలల డాక్టర్ అవ్వారి శ్రీనివాస్‌ప్రసాద్, డాక్టర్ నీరజ, లయన్స్ క్లబ్ ఆఫ్ నల్లగొండ జిల్లా ఆర్‌సీ ఆమంచి రాజలింగం సౌజన్యంతో ఏర్పాటుచేసిన మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా పంపిణీచేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మట్టి వినాయక విగ్రహాలను పూజించి పర్యావరణాన్ని పరిరక్షించడంలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెర్సీ మెంబర్ నాంపల్లి రమేశ్, ట్రస్టు చైర్మెన్ దాచేపల్లి ప్రకాశ్‌గుప్త, క్లబ్ అధ్యక్షులు కొసనం రాంరెడ్డి, తిరందాసుజగన్, గోశిక కరుణాకర్, ఎమ్‌డి.అత్తార్ పాషా, మొగుదాల రమేశ్‌గౌడ్, ఉప్పు అంజనేయులు, కాసుల వెంకటేశం, కటకం ప్రశాంత్, బొబ్బిళ్ల మురళి, కామిశెట్టి చంద్రశేఖర్, భాస్కర్, సిలివేరు మంగయ్య, దాచేపల్లి శ్రీను, పోలోజు రాజు, శ్రీనివాస్‌చారి, వేముల నర్సింహ, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.



ఉపాధ్యాయుడు బొందుగుల శేషారెడ్డికి సత్కారం

నవతెలంగాణ-రాజపేట

రాజపేట మండలకేంద్రంలోని ప్రభుత్వఉన్నత పాఠశాలలో విద్యాబుద్ధులు నేర్పి తమ జీవితాలకు వెలుగు మార్గదర్శకాన్ని నిలిపిన గురువులలో ఒకరైన రిటైర్డ్ ఉపాధ్యాయులు బొందుగుల శేషారెడ్డికి పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానం చేసి గురుపూజోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మఠంల సత్యనారాయణదాస్, ఠాగూర్‌స్వరణ్‌పాల్‌సింగ్, ఇంజమల్లేష్, బి.సురేష్‌రెడ్డి, కరాటే బాలు ఎలియాస్ నీరటి బాల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

పోషకాహార వారోత్సవాలు, డ్రై డే కార్యక్రమాలు

రాజపేట: పోషణ మాసం సందర్భంగా రాజపేట సెక్టర్‌లోని రాజపేట- 2 అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం పోషకాహార వారోత్సవాలు నిర్వహించారు. ఈ సమావేశంలో తాజా కూరగాయలు, ఆకుకూరలు, పండ్లు, చిరుధాన్యాలు, అంగన్వాడీ కేంద్రంలో ప్రతిరోజు తల్లులకు పిల్లలకు ఇచ్చే పౌష్టికాహారాన్ని ప్రదర్శించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ మడపతి పార్వతి మాట్లాడుతూ ప్రతిరోజు భోజనంతో పాటు మంచి చిరుధాన్యాలను, పాలు, గుడ్లు గర్భిణులతో పాటు పిల్లలకు కూడా ఇవ్వాలని తెలిపారు.అనంతరం గ్రామంలోని కొన్నిగృహాలను సందర్శించి డ్రైడే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్త లక్ష్మీ ప్రసన్న పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ పగడాల సత్యనారాయణ మృతి

నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని ఇంద్రపాలనగరం (తుమ్మలగూడెం) గ్రామ మాజీ సర్పంచ్ పగుడాల సత్యనారాయణ(77) శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందారు.కాంగ్రెస్‌మండల అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేక అశోక్‌రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు మందడి రవీందర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ పూస బాలమణి, మాజీ సర్పంచ్ పూస బాలనరసింహ సత్య నారాయణ భౌతికకాయాన్ని సందర్శించి పూల మాలలేసి నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.నివాళులర్పించిన వారిలో కాంగ్రెస్ జిల్లా నాయకులు నల్ల వెంకట్‌రెడ్డి, కాటేపల్లి యాదయ్య, రామన్నపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి జమీరోద్దీన్, నాయకులు మీర్ ఖాజా అలీ, గర్దాస్ సురేష్, ఎండి నాసర్, సింగనబోయిన జంగయ్య, వెలకుర్తి జానాచారి, రాధారపు మల్లేష్, పెద్దగోని వెంకటేష్, వివిధ పార్టీల నాయకులు ఉన్నారు.



పోషణ లోపం లేకుండా చూడాలి

- డీడబ్ల్యూఓ కృష్ణవేణి

నవతెలంగాణ-రామన్నపేట

గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలు, పిల్లల్లో పౌష్టికాహార లోపం లేకుండా చూడాలని ప్రతి ఒక్కరికి పోషణ మాస ఉత్సవాలలో భాగంగా వివరించాలని, అవగాహన కల్పించాలని డీడబ్ల్యూఓ కృష్ణవేణి, స్థానిక తహసీల్దార్ బహదూర్, ఎంపీడీవో భూక్యా యాకూబ్‌నాయక్ అన్నారు.శుక్రవారం మండలకేంద్రంలో ఏడవ పోషణ మాసోత్సవాలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు పాల్గొని మాట్లాడుతూ గర్భిణులకు, బాలింతలకు, ప్రీస్కూల్ పిల్లలకు అంగన్వాడీ కేంద్రంలోనే భోజనం వండి పెట్టాలన్నారు.ఈనెల 6 నుండి 3 సంవత్సరాల లోపు సందర్భంగా పిల్లలు కు ఇంటికి బాలామృతం, గుడ్లు ఇచ్చేటప్పుడు గుడ్లు నాణ్యతగా ఉన్నాయా లేదా పరిశీలన చేసి ఇవ్వాలని, ప్రతినెలా 2 సార్లు పంపిణీ చేయాలని సూచించారు.ఈ సందర్భంగా పోషకాలు ఉన్న వివిధ ఆహారపదార్థాలను ప్రదర్శించారు. నూతన జాతీయ విద్యా విధానంలో భాగంగా అంగన్వాడీ టీచర్స్‌కు ప్రీస్కూల్ కిట్ పంపిణీ చేశామన్నారు.ఈ కార్యక్రమంలో సీడీపీఓ వి.వెంకటరమణ, ఏసీడీపీఓ సమీరా, ఏపీఓ వెంకన్న, హెచ్ఈఓ గోపాల్, సూపర్వైజర్స్ హేమలత, బాలమణి, పోషణ అభియాన్ సిబ్బంది, అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.


రామన్నపేటలో..

భువనగిరికలెక్టరేట్ : భువనగిరి మండలంలోని మన్నెవారిపంపు గ్రామంలో అంగన్వాడీకేంద్రంలో పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు.ఐసీడీఎస్ సూపర్‌వైజరు ఊర్మిల, డాక్టర్ కాంచనలక్ష్మి హాజరై మాట్లాడారు. అంగన్వాడీకేంద్రంలోని పిల్లలకు ఆరోగ్య పరీక్షలు, ఎత్తు,బరువు పరీక్షలు ఆకలి పరీక్షలు నిర్వహించారు.గర్భిణులకు, బాలింతలకు పోషణ ఆహారం గురించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరిస్తూ, బారి వర్షాల కారణంగా విష జ్వరాలు ప్రబలకుండా, దోమల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అంగన్వాడీ చుట్టూ పరిసరాలను పరిశీలించారు. గ్రామస్తులకు షుగర్‌పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రంలో పంచాయతీ కార్యదర్శి పర్వీన్, ఏఎన్ఎం కిరణ్మయి, సెకండ్ ఏఎన్ఎం సునంధ, అంగన్‌వాడీ కార్యకర్త వై.పద్మ ఆశా కార్యకర్త జానకి పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు పుల్లూరు ఉపేందర్‌గుప్తా ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-రాజపేట

రాజపేటకు చెందిన పుల్లూరు అనంతలక్ష్మి ఫౌండేషన్ చైర్మెన్, ఎస్వీ బిల్డర్స్ డెవలపర్స్ ఎండి, లయన్స్ క్లబ్ ఆఫ్ గ్రేటర్ బంజారా 320 డి. రీజియన్ చైర్‌పర్సన్ పుల్లూరు ఉపేందర్‌గుప్తా ఆపదలో ఉన్న పేదవారికి సాయం చేస్తూ ఇతరులకు ఆదర్శంగా నిలిచారు.హైదరాబాద్ దిల్‌సుఖ్‌నగర్ పిఎన్‌టి కాలనీకి చెందిన కరాటే మాస్టర్ తీగల శ్రీనివాస్‌రెడ్డి కిడ్నీలు చెడిపోగా ఇటీవల చికిత్స చేయించుకున్నారు. శ్రీనివాసరెడ్డి అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకున్న పుల్లూరు ఉపేందర్ గుప్తా లయన్స్ క్లబ్ సభ్యులు జె.మురళీకృష్ణలు ఆర్థికసాయం చేయడానికి ముందుకు వచ్చి పిల్లల చదువు నిమిత్తం రూ. 20,000 సాయాన్ని చెక్కు రూపంలో అందజేశారు. పేద ఆడపిల్లలకు పెళ్లిళ్లకు పుస్తె మట్టెలు, నూతనవస్త్రాలు, అందజేస్తున్నట్లు తెలిపారు.పేదవారింట్లో పిల్లల చదువుల కోసం తన వంతు సహాయ సహకారాలు అందిస్తామని ఉపేందర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో పుల్లూరు అనంతలక్ష్మి ఫౌండేషన్ సభ్యులు పుల్లూరు చరణ్ కుమార్, శ్రీనివాసులు తదితరులు ఉన్నారు. పేదల కడుపు నింపుతున్న పుల్లూరు ఉపేందర్‌గుప్తా తన తల్లి జ్ఞాపకార్థం పుల్లూరు ఉపేందర్‌గుప్తా పుల్లూరు అనంతలక్ష్మి ఫౌండేషన్ స్థాపించి ఫౌండేషన్ ద్వారా హైదరాబాద్ నగరంలోని ఉస్మానియా, గాంధీ, నీలోఫర్ తదితర ఆసుపత్రుల వద్ద వందలాది మంది పేదలకు రోగులకు బంధువులకు నిత్యం అన్నదానం చేస్తున్నారు.పుల్లూరు అనంతలక్ష్మి ఫౌండేషన్ ద్వారా చేస్తున్న సేవలను గుర్తించిన పలువురు స్వచ్ఛందసంస్థల వారు పుల్లూరు ఉపేందర్‌గుప్తాకు పలు అవార్డులు పురస్కారాలు అందజేసి అభినందించారు.



వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన ప్రభుత్వ విప్


నవతెలంగాణ-యాదగిరిగుట్ట

వినాయక చవితి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య రాష్ట్ర,ఆలేరు నియోజకవర్గ ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు ఒక ప్రకటనలో తెలిపారు.రాష్ట్రం లో కురుస్తున్న వర్షాల కారణంగా ఇబ్బం దులు ఎదుర్కొంటున్న వరద బాధితులు త్వరితగతిన కోలుకోవాలని, రాష్ట్ర ప్రజలకు అన్ని విఘ్నాలు తొలిగిపోయి పాడి పంటలు సమృద్ధిగా పండాలని, సుఖ సంతోషాలతో వర్థిల్లాలని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గణ నాథున్ని వేడుకున్నారు. ఆలేరు నియోజకవర్గ ప్రజలందరూ వినాయక నవరాత్రులను రాజకీయాలు, కులమతాలకతీతంగా ప్రశాంత వాతావరణంలో ఘనంగా జరుపుకోవాలన్నారు.

మల్లికార్జున హైస్కూల్‌లో గణేశ్ ఉత్సవాలు

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని విద్యానగర్‌లోని మల్లికార్జున హైస్కూల్‌లో శుక్రవారం గణేశ్ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులతో మట్టి గణపతులను తయారుచేయించి గణేశ్ చవితి పండుగ ప్రాముఖ్యతను విద్యార్థులకు ఉపాధ్యాయులు తెలియజేశారు. విద్యార్థులు శివపార్వతి, వినాయకుని వేషధారణతో అలరించారు. పర్యావరణ హితంగా మట్టితో చేసిన గణపతులతో పండుగ చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ దేవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



జిట్టా మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసిన క్యామ మల్లేశ్

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

తెలంగాణ ఉద్యమ నాయకుడు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జిట్ట బాలకృష్ణారెడ్డి మృతికి ఆ పార్టీ రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్ సంతాపం తెలియజేశారు.శుక్రవారం జిట్టా పార్థివ దేహాన్ని సందర్శించినివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిట్ట బాలకృష్ణారెడ్డి తెలంగాణ ఉద్యమం కోసం ఎన్నో పోరాటాలు చేశారని, తెలంగాణ ఉద్యమ సమయంలో బాల కృష్ణారెడ్డి తెలంగాణ బోనాలు, పీర్ల ఊరేగింపు, తెలంగాణ సంస్కృతి సంప్రదాయాన్ని ఢిల్లీ వరకు తెలియజేశారని తెలిపారు.ఈరోజు తెలంగాణ రాష్ట్రం ఒక మంచి నాయకున్ని కోల్పోయిందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు ర్యాకల శ్రీనివాస్, మండల అధ్యక్షులు జనగాం పాండు, ప్రధాన కార్యదర్శి ఓం ప్రకాష్‌గౌడ్, మాజీ మున్సిపల్ వైస్‌చైర్మెన్ చింతల కృష్ణయ్య, రమేష్‌రెడ్డి, నర్సిరెడ్డి పాల్గొన్నారు.



మట్టి వినాయకులను పూజించాలి

నవతెలంగాణ-ఆత్మకూరు ఎం

ప్రజలు మట్టి వినాయకుల ప్రతిమలను పూజించి పర్యావరణాన్ని రక్షించాలని కొరటికల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.వెంకన్న కోరారు. శుక్రవారం మండలంలోని కొరటికల్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు మట్టి వినాయకులపై అవగాహన కలిగించారు. అనంతరం పాఠశాల విద్యార్థులు మట్టి వినాయకుల ప్రతిమలను తయారు చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు స్వామి, రవి, అనురాధ విద్యార్థులుచరణ్,మనోజ్, శివ,మత్స్యగిరి,భానుతేజ, మల్లికార్జున్, సాయితేజ పాల్గొన్నారు.

మట్టి గణపతిని పూజించండి పర్యావరణాన్ని కాపాడండి

- ఆర్‌కె హాస్పిటల్ అధినేత చావ రాజ్‌కుమార్

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి పట్టణంలోని ఆర్‌కే హాస్పిటల్, చావా ఫౌండేషన్ ఆధ్వర్యంలో వినాయక చవితిని పురస్కరించుకుని ఆర్కే హాస్పిటల్ అధినేత డాక్టర్ చావా రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో పట్టణ ప్రజలకు మట్టి గణపతి విగ్రహాలను హాస్పిటల్ సిబ్బందితో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలంతా మట్టి గణపతిని పూజించి పర్యావరణాన్ని కాపాడాలన్నారు. కృత్రిమరంగుల వాడకాన్ని తగ్గించి నీటి కాలుష్యాన్ని అరికట్టాలని అందుకోసమే తన ప్రయత్నంగా మట్టి గణపతి విగ్రహాలను తమ ఫౌండేషన్,ఆర్‌కే హాస్పిటల్ ద్వారా పట్టణ, పరిసర ప్రాంత ప్రజలకు అందజేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ చావా అక్షేష, సిబ్బంది పాల్గొన్నారు.



జిట్టాకు నివాళులర్పించిన మండల నాయకులు

నవతెలంగాణ-బొమ్మలరామారం

తెలంగాణ ఉద్యమకారుడు జిట్టా బాలకృష్ణారెడ్డికొన్ని నెలల నుండి అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మృతి చెందారు.కాగా మండలకేంద్రంలోని ఆయన చిత్రపటానికి బీఆర్ఎస్ మండలనాయకులు పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

టీపీసీసీ చీఫ్‌గా మహేశ్‌కుమార్‌గౌడ్ ఎన్నిక పట్ల హర్షం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

తెలంగాణ పీసీసీఅధ్యక్షులుగా,చీఫ్‌గా మహేశ్‌కుమార్‌గౌడ్ ఎన్నిక పట్ల సర్వాయి పాపన్న మోకుదెబ్బ గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు దూడల రమేష్‌గౌడ్, జిల్లా కార్యదర్శి బైరి విశ్వనాథంగౌడ్ హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ బడుగు,బలహీన వర్గాల గౌడ సమాజానికి చెందిన మహేష్‌కుమార్‌గౌడ్‌కు తెలంగాణ పీసీసీ చీఫ్‌గా నియమించడం గౌడ సామాజికవర్గానికి పెద్దపీట వేసినట్లైందన్నారు.

సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్‌కు సన్మానం

నవతెలంగాణ-మిర్యాలగూడ



మిర్యాలగూడ సబ్ కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన నారాయణ్ అమిత్‌ను శుక్రవారం మిర్యాలగూడ సమాచార హక్కు వికాస సమితి కార్యకర్తలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ నారాయణ్ మాట్లాడుతూ ప్రజలకు పౌర సేవలు అందించడంలో తనవంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైస్ ప్రెసిడెంట్ మహేశ్వరం సతీష్ కుమార్. మిర్యాలగూడ మండల అధ్యక్షులు ఎండి కలీం, ఉపాధ్యక్షులు షేక్ సల్మాన్, ఊట్లపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు పిన్నం యాదగిరి, త్రిపురారం మండలం అధ్యక్షులు చీదళ్ళ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

చదువులతోనే కుటుంబ అభివృద్ధి

నవతెలంగాణ-మునగాల

పిల్లల చదువులే కుటుంబ అభివృద్ధికి పునాదులవుతాయని జిల్లా బాలల పరిరక్షణ విభాగం ప్రొటెక్షన్ అధికారి షేక్ మీరా అన్నారు. శుక్రవారం ఆదర్శ పాఠశాలలో బాలరక్ష భవన్ జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో పాఠశాల పిల్లలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స మాజంలో ప్రతి ఒక్క విద్యార్థి ఆలోచనలో మార్పు రావాలన్నారు. భవిష్యత్తుపై లక్ష్యంతో చదువుకోవాలని సూచించారు. సమాజంలో ఉన్నత స్థాయిలో ఉండే విధంగా భవిష్యత్తు కార్యాచరణ చేసుకోవాలని చెప్పారు. తల్లి దండ్రులు తమ పిల్లల మీద పెట్టుకున్న ఆశలు, నమ్మకాన్ని, భవిష్యత్తు లక్ష్యాన్ని సాధించేందుకు పిల్లలు ఇష్టంతో కష్టపడి చదివి మంచి పేరు తెచ్చుకోవాలన్నారు.ఈ కా ర్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి జ మీల బేగం,బాల రక్ష భవన్ అధి కారి శ్రీలక్ష్మి,పాఠశాల ఉపాధ్యా యులు మురళీ మోహన్ రెడ్డి,బి. ప్రసాద్,గంగాధర్,ప్రసన్న కుమారీ, డి సంతోష్ ,ఆర్. వి .ఆర్ ప్రసాద్ పాల్గొన్నారు.

అమరవీరుల ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

- మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-చండూరు



అమరవీరుల ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శుక్రవారం గట్టుపల్ మండల పరిధిలోని తెరటుపల్లి గ్రామంలో బండ యాదయ్య, బొడ్డుపల్లి సత్తయ్య స్థూపావిష్కరణకు ఆయన హాజరయ్యారు. బొట్టు శివకుమార్ అధ్యక్షతన నిర్వహించిన ఈ సభలో జూలకంటి మాట్లాడుతూ, కామ్రేడ్ సత్తయ్య, యాదయ్య వారి లేని లోటు పార్టీకి తీరని లోటని, వీరిద్దరూఎంతో క్రమశిక్షణతో సీపీఐ(ఎం)లో చురుకైన పాత్ర పోషించారని కొనియాడారు. పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతూ, ప్రజా సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు వారు ముందుండి నడిపించే వారన్నారు.కామ్రేడ్ యాదయ్య,సత్తయ్య చనిపోవడం వల్ల కుటుంబానికి పెద్దదిక్కు కోల్పోయారనివారు ఆవేదన వ్యక్తం చేశారు. దోపిడీ లేని సమాజం కోసం నిరంతరం పోరాడేది ఎర్ర జెండానే అని ఆయన అన్నారు. దున్నేవాడికే భూమి కావాలని, దొరలకు, జమిందార్లకు, నిజాం నవాబులకు వ్యతిరేకంగా పోరాడి ఆనాడు 4000 మంది వీర తెలంగాణ సాయుధ పోరాటంలో అమరులైనారని అన్నారు.ఆనాడు కమ్యూనిస్టుల పోరాటం వలన 10 లక్షల భూమిని పంచిన చరిత్ర ఎర్ర జెండాదే అని అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలనిపిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులుబండ శ్రీశైలం,ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శికట్ట నరసింహ,జిల్లా కమిటీ సభ్యులుకర్నాటి మల్లేశం,మండల నాయకులుపగిల్ల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ మల్గే శ్రీశైలంఅచ్చిన శ్రీనివాస్,కర్నాటి సుధాకర్,వరికుప్పల ముత్యాలు, జెర్రిపోతుల ధనంజయగౌడ్, వల్లూరు శ్రీశైలం,కట్ట శీను, బండ లింగయ్య, ఎండి రబ్బాని, పబ్బు మారయ్య, కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.

డిండి ఎత్తిపోతల పథకం డిపిఆర్ ను ఆమోదించే వరకు పోరాటం ఆగదు

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం

నవతెలంగాణ-చండూరు



ఫ్లోరైడ్ ప్రాంతాలైన మునుగోడు దేవరకొండ నియోజకవర్గాలకు సాగునీరు అందించే డిండి ఎత్తిపోతల పథకం డీపీఆర్‌ను వెంటనే ఆమోదించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుబండ శ్రీశైలం డిమాండ్ చేశారు. శుక్రవారం మండల పరిధిలోని నేర్మట, చండూరు, కొండాపురం గ్రామాలలో డీపీఆర్ ను ఆమోదించాలని సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2016లో జీవో ఎంఎస్ నెంబర్ 107 ద్వారా అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం డిండి ఎత్తిపోతల పథకానికి రోజుకు అర టీఎంసీ చొప్పున 60 రోజులలో, 30 టీఎంసీల నీరు జిల్లాలోని సింగరాజుపల్లి ,గొట్టిముక్కుల చింతపల్లి, లక్ష్మణాపురం శివన్న గూడెం రిజర్వాయర్లు నింపి సాగునీరు నీరందించాలని నిర్ణయించిందన్నారు. రిజర్వాయర్లకు సంబంధించిన పనులు కొంతమేరకు జరిగినా కీలకమైన డీపీఆర్‌ను ఆమోదించలేదన్నారు. సుమారు 27 కిలోమీటర్ల కాలువని తవ్వే పనులకు సంబంధించిన పర్యావరణ అనుమతుల కోసం లేఖలు రాయలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం డీపీఆర్‌కు అనుమతులివ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయగౌడ్, పాలెం శ్రీను, అయితగోని బిక్షమయ్య, కొత్తపల్లి నరసింహ,సత్యనారాయణ, సిహెచ్ ప్రభాకర్, గిరి వెంకయ్య, సిలివేరు బిక్షమయ్య, పాపయ్య, కృష్ణయ్య, సిలువేరు అంజయ్య, వల్లూరి లింగయ్య, ఎం.శ్రీనివాస్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

భైరు మల్లయ్య ఆశయాలను కొనసాగిస్తాం

- కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షులు మాటూరి బాలరాజు

నవతెలంగాణ-వలిగొండ



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షులు. స్వతంత్ర సమరయోధులు అమరజీవి భైరు మల్లయ్య ఆశయాలను కొనసాగిస్తామని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షులు మాటూరి బాలరాజు అన్నారు. శుక్రవారం వలిగొండ పట్టణకేంద్రంలో కల్లు గీత కార్మిక సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో భైరుమల్లయ్య నాల్గో వర్ధంతిని పురస్కరించుకొని మల్లయ్య చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ కల్లుగీత రక్షణ కల్లుగీత అభివృద్ధి. కల్లు గీత కార్మికుల సంక్షేమ కోసం నిరంతరం పనిచేస్తున్న కల్లు గీత కార్మిక సంఘం ఉద్యమ నిర్మాతల్లో ఒకరు భైరుమల్లయ్య అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులుగా నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శిగా అనేక గీత కార్మిక ఉద్యమాలను నిర్వహించి కల్లుగీత కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం తన జీవితాంతం పరితపించిన వ్యక్తి అని కొనియాడారు. భైరు మల్లయ్య కల్లుగీత కార్మిక ఉద్యమాలను నిర్వహించడంతోపాటు సమాజంలో జరుగుతున్న అసమానతలను రూపుమాపాలని జరిగిన అనేక పోరాటాలలో క్రియ శీలక పాత్ర నల్లగొండ జిల్లాలో పోషించారని తెలిపారు.ఇప్పటి ప్రభుత్వాలు అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న కొన్ని హక్కులను కాలరాచే ప్రయత్నం చేస్తున్నాయని కొత్తగా గీత రక్షణ కోసం ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం ఊకదంపుడు ఉపన్యాసాలు వరకే వాగ్దానాల వరకే పరిమితమవుతున్నారని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పదేండ్లవుతున్నా రూ.లక్షల కోట్ల బడ్జెట్ ఉన్నప్పటికీ గీత కార్మికుల సంక్షేమానికి అధిక మొత్తంలో నిధులు కేటాయించకపోవడం బాధాకరమైన విషయమన్నారు. ఈకార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య,గాజుల ఆంజనేయులు, మండల ప్రధానకార్యదర్శి పల్సం స్వామిగౌడ్, సత్తయ్య పాల్గొన్నారు.

ప్రభుత్వాస్పత్రిని తనిఖీ చేసిన ప్రభుత్వవిప్

- కలెక్టర్ హనుమంతు కె.జెండగే

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆలేరు పట్టణంలోని ప్రభుత్వాస్పత్రిని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, కలెక్టర్ హనుమంత్ కే జెండగే శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు.ఆస్పత్రిలో అవసరమయ్యే సౌకర్యాలు లేనప్పుడు ప్రభుత్వం దృష్టికి ఎందుకు తీసుకురాలేదని డాక్టర్ని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్య వైద్యంపై ఎక్కువ ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ప్రజలకు, రోగులకు వైద్యులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాన్నారు. ఆస్పత్రిని 50 పడకల ఆస్పత్రిగా మారుస్తామన్నారు, ప్రస్తుతం డయాలసిస్ కేంద్రంలో ఉన్న బెడ్ల కంటే ఎక్కువ బెడ్లను ఏర్పాటుకు కృషిచేస్తామన్నారు. ఆసుపత్రిలో అవసరమయ్యే మెడిసిన్‌ను ఎప్పటికప్పుడు ప్రజలకు అందించాలని,ల్యాబ్,ఎక్స్ రే,మెడిసిన్,కావాల్సిన స్టాఫ్‌కు సంబంధించిన వివరాలను అందించాలన్నారు. ఆస్పత్రిలో నెలరోజులలో వైద్య సేవలలో మార్పు రావాలన్నారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, డయాలసిస్ సెంటర్‌లో రోగుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ స్వప్నరాథోడ్, డాక్టర్లు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మూసీ మురుగు నీటితో అందరికీ అనారోగ్యమే

నవతెలంగాణ-రామన్నపేట

మూసీ నది పారిశ్రామిక వ్యర్థ రసాయనాలతో విష తుల్యంగా మారడంతో అందరూ అనారోగ్యం పాల వుతున్నారని, ఈ నీటికి ప్రత్యామ్నాయంగా గోదావరి-కృష్ణ జలాలు పారించాలని మూసీ ప్రక్షాళణ - గోదావరి, కృష్ణా జలాల సాధన వేదిక జిల్లా కో కన్వీనర్ మేక అశోక్‌రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం మండలకేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఆసిఫ్‌నహర్, దర్మారెడ్డిపల్లి, పిలాయిపల్లికాల్వలో మూసీ విషకాలుష్యపు నీరు ప్రవహిస్తుందన్నారు. తద్వారా మనుషులు, జంతువులు, పశుపక్ష్యాదులు ప్రమాదంలో పడుతున్నాయన్నారు. ప్రత్యామ్నాయంగా అసీఫ్‌నహర్, దర్మారెడ్డిపల్లి, పిలాయిపల్లి కాల్వలో గోదావరి-కృష్ణా జలాలు అందించాలని కోరారు. ఈనెల 9న రామన్నపేట మండల కేంద్రంలో నిర్వహించే సదస్సుకు కాల్వల పరివాహ రైతాంగం, ప్రజానీకం అధిక సంఖ్యలో హాజరుకావాలని పిలుపునిచ్చారు. మూసీ పరివాహక ప్రాంతాల ప్రజలకు, రైతులకు గత్యంతరం లేక విషతుల్యమని తెలిసికూడా పంటలకు, వివిధ అవసరాలకు ఈ మూసిటి నీటిని వాడాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. ఈ నీటితో పంటలు పండించటంతో ప్రజల ఆరోగ్య వ్యవస్థ దెబ్బతిని, భవితవ్యం ప్రశ్నార్థకంగా మారుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.బస్వాపురం రిజర్వాయర్ ద్వారా గోకారం చెరువును నింపి అసిఫ్‌నహర్, ధర్మారెడ్డిపల్లా,పిలాయిపల్లి కాల్వల ద్వారా గోదావరి జలాలు అందించటానికి ప్రత్యామ్నాయ అవకాశం ఉందన్నారు. సదస్సుకు ప్రజలు, రైతులు, మేధావులు, రాజకీయ పార్టీల నాయకులు, విద్యావంతులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు.

నకిరేకల్ చేరిన ఎస్ఎఫ్ఐ మోటార్ సైకిల్ పోరు యాత్ర

నవతెలంగాణ-నకిరేకల్



ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన సంక్షేమ హాస్టల్ సంరక్షణ ప్రభుత్వ విద్య పరిరక్షణ కోసం చేపట్టిన మోటార్ సైకిల్ పోరు యాత్ర శుక్రవారం నకిరేకల్‌కు చేరుకుంది .ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్ష ,కార్యదర్శులు ఆకారపు నరేష్ ఖమ్మంపాటి శంకర్ మాట్లాడుతూ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో పనిచేస్తున్న పార్ట్ టైం టీచర్స్,లెక్చరర్స్, డీఈవో, ఏఎన్ఎం, అసిస్టెంట్ కేర్ టేకర్లను విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ముందస్తు సమాచారం లేకుండా జూమ్ మీటింగ్ ద్వారా ఎవరు విధులకు రావద్దని సెక్రెటరీ ఆయా ప్రిన్సిపాల్స్‌కు చెప్పడం జరిగిందన్నారు. ఆ నిర్ణయాన్ని కార్యదర్శి వెంటనే వెనక్కి తీసుకొని ఉపాధ్యాయులను విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర గర్ల్స్ కో కన్వీనర్ కుంచం కావ్య స్పందన, పావని, లక్ష్మణ్ నాయక్, ముస్కు రవిందర్, కోరె రమేష్ బుడిగ వేంకటేష్, సన్ని, ప్రవీణ్, జగన్, వీరన్న, ప్రసన్న, రాకేష్, సిద్దు పాల్గొన్నారు.

పాము కాటుకు గురైన మహిళ.. అందుబాటులో లేని డాక్టర్లు

నవతెలంగాణ-తుంగతుర్తి

పాముకాటుకు గురైన ఓ మహిళ రక్షించండి అంటూ శుక్రవారం రాత్రి మండల కేంద్రంలోని ఏరియా ఆసుపత్రికి వచ్చింది. మండల పరిధిలోని రావన్నగూడెం తండాకు చెందిన గుగులోతు అరుణ సాయంత్రం ఏడు గంటలకు చీకటి పడిన వేళ తమ ఇంటి ఆవరణలో ఉన్న మంచినీటి ట్యాంకు దగ్గరకు చేరుకొని పనులు చేస్తుండగా ఆకస్మాత్తుగా ఆమె పాముకాటుకు గురైంది. ఆమెను హుటాహుటిన తుంగతుర్తి ఏరియా ఆసుపత్రికి తరలించగా డాక్టర్లు ఎవరూ అందుబాటులో లేరని తెలిపారు. దీంతో స్టాఫ్ నర్సులు డాక్టర్ లోహితను ఫోన్లో సంప్రదించి తను చెప్పిన మేరకు ఆమెకు ప్రాథమిక చికిత్స చేశారు. మెరుగైన వైద్యం కోసం 104కు ఫోన్ చేస్తే అంబులెన్స్ అందుబాటులో లేకపోవడంతో వారు వారు ప్రయివేటు వాహనాన్ని ఏర్పాటు చేసుకుని మెరుగైన చికిత్స నిమిత్తం సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు.

చేనేత మిత్ర (త్రిఫ్ట్) పథకాన్ని పునర్ ప్రారంభించాలి

- చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గుండు వెంకట్ నర్సు

నవతెలంగాణ-మోత్కూరు



చేనేత మిత్ర, (త్రిఫ్ట్) పథకం ఆగస్టు నెలలో ముగిసినందున, ఈ త్రిఫ్ట్ పథకాన్ని ప్రభుత్వం వెంటనే పునర్ ప్రారంభించాలని చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం మోత్కూర్‌లో జరిగిన చేనేత కార్మికుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. 2021 ఆగస్టులో ప్రారంభమైన త్రిఫ్ట్ పథకం, 2024 ఆగస్టుతో ముగిసినందున, కార్మికుల ఖాతల్లో, ప్రభుత్వం జమ చేయాల్సిన డబ్బులు విడుదల చేసినందుకు ప్రభుత్వానికి, కృతజ్ఞతలు తెలియ జేస్తూ, ఈ పథకం చేనేత కార్మికులకు ఎంతగానో ఉపయోగ పడిందన్నారు.ప్రతినెలా మగ్గం నేసే కార్మికుడు రూ. 200, అనుబంధ కార్మికులు రూ. 800 చొప్పున పొదుపు చేసి, ఆర్‌డి (వన్) బ్యాంకు ఖాతలో జమ చేస్తే, ప్రభుత్వం ఆర్‌డి (టూ)లో, రెండింతలు రూ.4000 జమ చేసి, మొత్తం డబ్బులు, మూడు సంవత్సరాలకు తీసుకునే విధంగా ఈ పథకాన్ని అమలు చేసిందని తెలిపారు. కాల పరిమితి ముగిసినందున, ఈ పథకం మళ్ళీ అమలు చేస్తారా, లేదా, అనే ఆందోళన చేనేత కార్మికుల్లో ఉందని, ఈ నెల 9వ తేదీన త్రిఫ్ట్ పథకం ముగింపు కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి పథకాన్ని యథావిధిగా కొనసాగిస్తామని స్పష్టమైన హామీ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో చేనేత నాయకులు వంగరి రాములు, పసునూరి నారాయణ, పసునూరి రమేష్ పాల్గొన్నారు.

విపత్తు వేళ మానవత్వం చాటుకున్న ఎంపీ చామల

నవతెలంగాణ-ఆలేరుటౌన్



తెలంగాణ రాష్ట్రంలో వరద బాధితుల కొరకు భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్‌రెడ్డి తనకు వచ్చే ఒక నెల వేతనాన్ని హైదరాబాద్ సెక్రటేరియట్‌లో శుక్రవారం ముఖ్యమంత్రి సహాయనిధి కార్యా లయంలో చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాలతో రాష్ట్రంలో ప్రకృతి వైపరీత్యాలతో సర్వస్వం కోల్పోయి అల్లాడుతున్న ప్రజలను ఆదుకోవడానికి సీఎం ఇచ్చిన పిలుపు మేరకు తన వంతు సహాయంగా ఒక నెల వేతనం రూ. 1,85,000 సీఎంరిలీఫ్‌ఫండ్‌కు విరాళంగా అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ విపత్కర పరిస్థితుల్లో బాధితులకు అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు,ఎంపీలు, వాణిజ్య సంఘాలు విరివిగా విరాళాలు ఇచ్చి సహకరించాలని కోరారు. బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటాం

- బౌ అండ్ యారో స్వచ్ఛంద సంస్థ

నవతెలంగాణ-తుంగతుర్తి

ఆపదలో ఉన్న ప్రజలను ఆదుకునేందుకు తమ సంస్థ ముందుంటుందని బౌ అండ్ యారో స్వచ్ఛంద సంస్థ వైస్ చైర్మన్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని వెంపటి గ్రామంలో ఇటీవల వర్షాలకు గ్రామానికి చెందిన భువనగిరి లక్ష్మీనారాయణ ఇల్లు పూర్తిగా శిథిలమైంది.దీంతో విషయం తెలుసుకున్న సంస్థ గ్రామానికి చేరుకొని అండగా మేమున్నామంటూ అతని కుటుంబానికి ఒక నెల సరిపోను నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. రానున్న రోజుల్లో స్వచ్ఛంద సంస్థ తరఫున తాము సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ సీఈవో మణికంట, కోఆర్డినేటర్ శశిధర్, వాలంటీర్లు కేశగాని మహేశ్వర్, చింతకింది సోమనారాయణ, సన్నాయిల సైదులు, పులుసు శేఖర్, క్రాంతి కుమార్ పాల్గొన్నారు.

జిట్టా బాలకృష్ణకు ఎమ్మెల్యే నివాళులు

నవతెలంగాణ-తుంగతుర్తి

తెలంగాణ ఉద్యమకారుడు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జిట్టా బాలకృష్ణారెడ్డి శుక్రవారం అకాల మరణం చెందారు. ఈ మేరకు స్థానిక శాసనసభ్యులు మందుల సామెల్ బీబీనగర్ మండలం మాగ్దూం పల్లి గ్రామానికి చేరుకొని ఆయన భౌతిక కాయంపై పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.

చెట్లను నరికిన వారికి నోటీసులు

- నవ తెలంగాణ వార్తకు స్పందన

నవతెలంగాణ-చివ్వెంల



హరితహారంలో భాగంగా మండలం లోని బండమీది చందుపట్లలో ఓ వీధిలో నాటిన చెట్లను అదే గ్రామానికి చెందిన కొల్లు సైదులు అనే వ్యక్తి నరికి వేశాడనే విషయంపై నవతెలంగాణ దినపత్రికలో ఈ నెల 5న వార్త ప్రచురితమైంది. ఈ వార్తకు అధికారులు స్పందించారు. శుక్రవారం సైదులు ఇంటికి వెళ్లి గ్రామపంచాయతీ సిబ్బంది నోటీసులు అందజేశారు. వారం రోజుల్లోగా వివరణ ఇవ్వాలని పంచాయతీ కార్యదర్శి మల్లయ్య నోటీసులో పేర్కొన్నారు. గ్రామంలో ఎవరైనా ప్రభుత్వానికి సంబంధించిన చెట్లను కొట్టివేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు.

ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దేది ఉపాధ్యాయులే

- 11వ వార్డు కౌన్సిలర్ కస్తాల శ్రావణ్ కుమార్

నవతెలంగాణ-హుజూర్‌నగర్

విద్యార్థులను ఉన్నదా పౌరులుగా తీర్చిదిద్దేది ఉపాధ్యాయులు అని 11వ వార్డు కౌన్సిలర్ కస్తాల శ్రావణ్ కుమార్ అన్నారు. స్థానిక టౌన్‌హాలులో బయ్యారపు రామారావు ఆధ్వర్యంలో జరిగిన పట్టణ పరిధిలోని ప్రాథమిక మరియు ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తల్లిదండ్రుల తర్వాత స్థానం ఉపాధ్యాయులుదే అన్నారు. మారుతున్న పరిస్థితులు కనుగుణంగా ఉపాధ్యాయులు విద్యార్థులను దేశ భవిష్యత్తుకు ఉపయోగపడే విధంగా ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దామన్నారు చిన్నతనం నుండి పరోపకారం నీతి నిజాయితీలను విద్యార్థులలో పెంపొందించాలన్నారు అనంతరం ఈ కార్యక్రమాలు ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర నాయకులు పాల్గొని మాట్లాడారు కార్యక్రమంలో కస్తాల సునీల్ నందిపాటి సైదులు మీసాల జనార్ధన్ ఏడవల్లి వీరబాబు సీతారాములమ్మ శ్రీదేవి ప్రసాద్ విజయమ్మ శాంతి వెంకటరమణ వినయ్ తదితరులు పాల్గొన్నారు.

పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవాలి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

సమతల ఆహారం చిరుధాన్యాల ప్రాముఖ్యత తక్కువ ఖర్చులో ఎక్కువ పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవాలని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సరిత పేర్కొన్నారు. నార్కట్ పల్లి-4 అంగన్వాడీ సెంటర్ పరిధిలో పోషణ మాసం కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. తక్కువ ఖర్చులో ఎక్కువ పోషక విలువలు కలిగిన ఆహారం,పోషణ లోపంతో వున్న పిల్లల తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. అనంతరం పోషణ మాసం ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ శ్రీరాములు, ఏఎన్ఎం నాగమణి , అంగన్వాడీ టీచర్ లక్ష్మి లోకల్ అంగన్వాడీ టీచర్స్, ఆశా కార్యకర్త, తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయులుగా జాల బిక్షం

నవతెలంగాణ-మర్రిగూడ

మండలంలోని శివన్నగూడ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న జాల బిక్షం ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికయ్యారు.గురువారం ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కేంద్రంలో విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉత్తమ ప్రతిభా అవార్డుల కార్యక్రమంలో ఆయన జిల్లా కలెక్టర్,జిల్లా విద్యాశాఖ అధికారి చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు.ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికైన జాల బిక్షం ను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ గురువారావు పాల్గొన్నారు.

సబ్ మార్కెట్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకు వినతి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



మండల పరిధిలోని అమ్మనబోలు గ్రామపంచాయతీ ఆవాస గ్రామమైన వెంకటపురంలో వరి ధాన్యం కొనడానికి సబ్ మార్కెట్ ఏర్పటు చేయాలని ఎమ్మెల్యే వేముల వీరేశంకు, ఎంపీడీవోకు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ మాజీ ఎంపీటీసీ కొంపల్లి సైదులు, రైతులు బొక్క వెంకటరెడ్డి, నల్ల బిక్షంరెడ్డి, మంద పర్శరాములు, ఏనుగు రాజిరెడ్డి పాల్గొన్నారు.

సాయుధ పోరాటా చరిత్రను వక్రీకరణ చేస్తున్న బీజేపీ

- సెప్టెంబర్ 17ను అధికారికంగా జరపాలి
- సీపీఐ జాతీయ కమిటీ సభ్యులు పల్లా వెంకటరెడ్డి

నవతెలంగాణ-క్లాక్‌టవర్



భూమికోసం,భుక్తి కోసం దొరలు భూసాముల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా సాగిన తెలంగాణ సాయుధ పోరాటానికి హిందూ ముస్లింల మధ్య జరిగిన పోరాటంగా అబద్దపు ప్రచారాలు చేస్తూ చరిత్రను వక్రీకరించే ప్రయత్నం బీజేపీ మానుకోవాలని సీపీఐ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకటరెడ్డి హెచ్చరించారు.శుక్రవారం పార్టీ కార్యాలయంలో మాగ్దుమ్ భవనంలో జిల్లా కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలో నైజాం కు వ్యతిరేకంగా సాగిన సాయుధ పోరాటం తెలంగాణ అగ్ని కణంగా మారిందని అన్నారు.నాడు దొడ్డి కొమరయ్య, చాకలి ఐలమ్మ, అమరత్వంతో రావి నారాయణరెడ్డి బద్దం ఎల్లారెడ్డి,మాగ్దుమ్ మోహినుద్దీన్ లు సాయుధ పోరాటానికి పిలుపునివ్వడంతో ప్రజలంతా నిజాంకు వ్యతిరేకంగా పోరాటం సాగించారని ఈపోరాటంలో నాలుగువేల అమరవీరుల రక్త తర్పణం చేశారని తెలిపారు. ఇంతటి ముహూర్తరమైన పోరాట చరిత్ర గలిగిన సెప్టెంబర్ 17 రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఆ పార్టీ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యంలి మాట్లాడుతూ . సెప్టెంబర్ 11 నుంచి 17 వరకు సిపిఐ ఆధ్వర్యంలో చేపట్టిన తెలంగాణ రైతాంగా సాయుధ పోరాట వారోత్సవాలు జిల్లా వ్యాప్తంగా నిర్వహించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో రాష్ట్ర సీనియర్ నాయకులు ఉజ్జిని రత్నాకర్ రావు,ఉజ్జిని యాదగిరి రావు,జిల్లా సహాయ కార్యదర్శి లోడింగి శ్రవణ్ కుమార్, కార్యవర్గ సభ్యులు పబ్బు వీరాస్వామి,బొడ్డుపల్లి వెంకటరమణ,గురిజ రామచంద్రం,బొల్గురి నరసింహ,తిర్పారి వెంకటేశ్వర్లు, ఆర్ అంజ చారి, పబ్బు వీరస్వామి, నలపరాజు రామలింగయ్య పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు జగదీశ్వర్‌కు సన్మానం

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

కొండమల్లేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోషల్ ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్నటువంటి బూరుగు జగదీశ్వర్‌కు ఈనెల 5న ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎన్నికై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయుని అవార్డు ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరరావు నాయక్, తోటి ఉపాధ్యాయులు బూరుగు జగదీశ్వర్‌ను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

దేశ రక్షణ కోసం ప్రజలు భాగస్వాములు కావాలి

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



భారతదేశ రక్షణ కోసం దేశ ప్రజలంతా భాగస్వాములు కావాలని ఆర్మీ మేజర్ రావత్ మేజర్ అభయ్ జీత్ అన్నారు. ఆర్మీ అందించిన సేవలు 75 ఏండ్లుపూర్తయిన శుభ సందర్భంగా జులై 30వ తేదీన 21 మంది ఆర్మీ మిలిటరీ జవాన్లతో జమ్మూ కాశ్మీర్ నుంచి ప్రారంభమైన జవాన్ల సైకిల్ యాత్ర శుక్రవారం కొండమల్లేపల్లి పట్టణానికి చేరుకుంది. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి, పోలీసులు, ప్రజలు ఆర్మీ జవాన్లకు పూలమాలలు వేసి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం పట్టణంలోని విజయ్ మేరీ పాఠశాల నందు ఎంజెపి బాలికల కళాశాలను సందర్శించారు. ఈ సైకిల్ యాత్ర అండమాన్ నికోబార్ దీవుల్లోని ఇందిరా పాయింట్ వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ ఆర్మీ జవాన్లు అందిస్తున్న సేవలను విద్యార్థులకు వివరించారు. మాజీ ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగినఈ కార్యక్రమంలో సీఐ ధనుంజయ గౌడ్, ఎస్ఐ రామ్మూర్తి, మాజీ వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఉట్కూరు వేమన్ రెడ్డి, బొడ్డుపల్లి సైదులు, కొండమల్లేపల్లి మాజీ సర్పంచ్ కుంభం శ్రీనివాస్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ గంధం సురేష్, కొడిదాల వెంకటయ్య, ధనుంజయ, వివిధ పత్రికల విలేకరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
శనివారం | సెప్టెంబర్ 07, 2024 | www.navatelangana.com

వాసవి క్లబ్స్ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు సన్మానం

నవతెలంగాణ-నకిరేకల్

వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వారోత్సవాలలో భాగంగా శుక్రవారం స్థానికంగా వాసవి కపుల్స్ క్లబ్, వనితా క్లబ్ ఆధ్వర్యంలో వేర్వేరుగా నకిరేకల్ ప్రెస్ క్లబ్ జర్నలిస్టులను ఘనంగా సన్మానించారు. ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షులు ఇనుగుర్తి రాంబాబు, రేపాల సతీష్, అధ్యక్షులు గండమల్ల రాములు, ఉపాధ్యక్షులు కందగట్ల శ్రీధర్, ప్రధాన కార్యదర్శి వడ్లకొండ రామ సాయిలు, కోశాధికారి యరకల శాంతి కుమార్, సభ్యులు శిరస్సు రమేష్ లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆ క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ రీజియన్ చైర్మెన్ దేవరశెట్టి సత్యనారాయణ, ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ బ్రహ్మదేవర పద్మ కృష్ణమూర్తి, వాసవి కపుల్స్ క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్ గుండా గోపి, వాసవి కపుల్స్ క్లబ్ అధ్యక్షులు గుండా నరేందర్, కార్యదర్శి వీరవెల్లి రఘునాథ్, వనిత క్లబ్ అధ్యక్షురాలు వాడకట్టురాధిక, కార్యదర్శి కందగట్ల భవాని, కోశాధికారి శర్విరాల శ్రీలత పాల్గొన్నారు.



కంపచెట్ల తొలగింపు

నవతెలంగాణ-నకిరేకల్

మండలంలోని మంగళపల్లి గ్రామ స్టేజి నుండి గ్రామానికి వెళ్లే దారికి ఇరువైపులా కంప చెట్లు విపరీతంగా పెరిగి ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా కాంగ్రెస్ నాయకులు బచపల్లి గంగాధర్ రావు ఆధ్వర్యంలో జేసీబీ సహాయంతో వాటిని తొలగించారు. ఆయన వెంట నాయకులు బొల్లెద్దు లక్ష్మయ్య, పెరుమళ్ల నాగయ్య , కట్ట ధనరాజు, నకిరేకంటి అంజయ్య , కందికంటి శ్రీను , దొరేపల్లి జానయ్య, బచ్చుపల్లి సుమన్ రావు, కందికంటి సతీష్ , పెరుమళ్ల రాజేష్, చింత లక్ష్మయ్య ఉన్నారు.



ఆశాలకు ఫిక్స్‌డ్ వేతనం నిర్ణయించాలి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

వైద్యా ఆరోగ్య శాఖలో 15ఏండ్లుగా పనిచేస్తున్న ఆశా వర్కర్లకు పారితోషకాల విధానం రద్దుచేసి కనీస వేతనం రూ.26,000 నిర్ణయించి అమలు చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణ అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు పానగల్లు, లైన్ వాడ, మాన్యంచెల్క మెడికల్ ఆఫీసర్లకు తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) నల్గొండ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నేషనల్ హెల్త్ మిషన్ కు తగిన బడ్జెట్ కేటాయించి కేంద్ర ప్రభుత్వం శాశ్వత ఆరోగ్య స్కీమ్ గా మార్చాలని అన్నారు. ఏఎన్ఎం, జీఎన్ఎమ్ నియామకాలలో ఆశాలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా కమిటీ సభ్యులు అద్దంకి నరసింహ, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు చింత వజ్రమ్మ, కత్తుల సువర్ణ, శైలజ, పద్మావతి, అనురాధ, దేవిక, ప్రేమలత, వీరభద్రమ్మ, సువర్ణ, శోభారాణి, రేణుక, జ్యోతి, మమత తదితరులు పాల్గొన్నారు.


తిప్పర్తిలో..

తిప్పర్తిమండలంలో..

ఆశా వర్కర్లకు పారితోషకాల విధానం రద్దుచేసి కనీస వేతనం 26,000 నిర్ణయించి అమలు చేయాలని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు టి. పార్వతమ్మ జి.పూలమ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం తిప్పర్తి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెడికల్ ఆఫీసర్లకు తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు.. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు రాజేశ్వరి, ధనమ్మ, సునీత, సైదమ్మ, నిర్మల, ఎల్లమ్మ పుష్ప, రుద్రమ్మ జ్యోతి, ప్రేమలత, శైలజ, పద్మా, రేణుక, కవిత, వసంత, చంద్రకళ, యాదమ్మ మల్లేశ్వరి, సువర్ణ, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.


నల్లగొండలో...

మర్రిగూడ : ఆశా డే సందర్భంగా దేశవ్యాప్తంగా ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలంటూ శుక్రవారం సిఐటియు ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యాధికారి డాక్టర్ సుమన్ కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా సీఐటీయూజిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య మాట్లాడుతూ ఆశా వర్కర్లను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు జంపాల వసంత,మట్టం భాగ్యమ్మ,ఏర్పుల పద్మ,ఊరి పక్క మేరీ,అందుగుల యాదమ్మ,రామావత్ జయమ్మ,లక్ష్మి,విజయమ్మ, కాలం సుజాత పాల్గొన్నారు.

కట్టంగూర్ : తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆశా వర్కర్లు సీఐటీయూ ఆధ్వర్యంలో శుక్రవారం మండల వైద్యాధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా నాయకులు పెంజర్ల సైదులు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా పనిచేస్తున్న ఆశా వర్కర్లను పర్మినెంట్ ఉద్యోగులుగా గుర్తించాలని కనీస వేతనం 26000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఆశా వర్కర్ల సంఘం జిల్లా కార్యదర్శి తవిటి వెంకటమ్మ, చౌగోని ధనలక్ష్మి, మండల అధ్యక్షురాలు భూపతి రేణుక, కార్యదర్శి చెరుకు జానకీ, నాయకులు శోభ, భారతి, పద్మ, మంగమ్మ, సంధ్య ఉన్నారు.

నార్కట్‌పల్లి : ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం నార్కట్ పల్లి, అక్కెనపల్లి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం వైద్య అధికారులకు సీఐటీయూఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా. ఆ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చింతపల్లి బయన్న మాట్లాడుతూ కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలని పర్మినెంట్ చేయాలని పిఎఫ్,ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత తదితర సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో కె.వాణి, ఎస్.సంధ్య, ఏ.అరుణ, పద్మ ,నాగలక్ష్మి తదితరులు ఉన్నారు.


నార్కట్‌పల్లిలో..



బైక్ ర్యాలీని జయప్రదం చేయండి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం

నవతెలంగాణ-ఆత్మకూరుఎం

బునాదిగాని కాల్వ పనులను పూర్తిచేసి గోదావరి, కృష్ణా జలాలను అందించాలని కోరుతూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఈనెల 10, 11వ తేదీలలో అడ్డగూడూరు నుంచి ప్రారంభమయ్యే బైక్ ర్యాలీని జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని కూరెళ్ళ గ్రామంలో బైక్ యాత్ర ప్రచార పత్రికను పార్టీ మండల నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ సెప్టెంబర్ 10న అడ్డగూడూరు లో బైక్ ర్యాలీ ప్రారంభం అయ్యి మోత్కూర్,ఆత్మకూరుఎం, మోటకొండూరు, వలిగొండ, భువనగిరి, బీబీనగర్ మండలాలలో యాత్ర తిరుగుతుందని సెప్టెంబర్ 11న కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో రైతులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.బీబీనగర్ మండలంలోని మక్తనాంతారం నుండి మొదలైన బునాదిగాని కాల్వ అడ్డగూడూరు మండలంలోని ధర్మారం వరకు సుమారు 98 కిలోమీటర్లు ప్రవహిస్తుందని, ఇప్పటి వరకు 34 కిలోమీటర్లు మాత్రమే పూర్తి అయిందని, 64 కిలోమీటర్లు పూర్తి కావాల్సి ఉందన్నారు.బునాదిగాని కాల్వ నిర్మాణానికి 448 ఎకరాల భూసేకరణ అవసరముండగా, ఇంకా కాల్వ పూర్తి కావడానికి 106 ఎకరాల భూసేకరణ కావలసిన ఉందని అన్నారు. ప్రభుత్వం కాల్వను త్వరగా పూర్తి చేసి, బస్వాపురం ప్రాజెక్ట్ ను అనుసంధానం చేసి, గోదావరి నీరందించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వేముల భిక్షం నాయకులు రచ్చ గోవర్ధన్, భాష బోయిన రాములు, తుమ్మల సత్యనారాయణ రెడ్డి, బండ బీరయ్య, అవనగంటి చంద్రయ్య, భాషబోయిన ఎల్లయ్య, ఎస్.సత్తయ్య, జోగుసాయిలు, మిరాలసిద్ధయ్య, నిమ్మలచంద్రయ్య, సుదగానినర్సయ్య, మారుపాక చంద్రయ్య, భాషబోయిన ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు.

'ప్రయాణికులు జాగ్రత్తగా ఉండాలి'

నవతెలంగాణ-హుజూర్‌నగర్

శని, ఆదివారాలు రెండు రోజులు సెలవు కావటం వినాయక చవితి పండుగ రావటం సందర్భంగా బస్సులలో ప్రయాణించే ప్రయాణికులు జాగ్రత్తగా ఉండాలని ఎస్సై ముత్తయ్య ఒక ప్రకటనలో తెలియజేశారు. తమ విలువైన వస్తువులు బంగారు ఆభరణాలు బస్సు ఎక్కేటప్పుడు దిగేటప్పుడు జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. లగేజీలు తీసుకునేటటువంటి సందర్భాల్లో జాగ్రత్త వహించాలని తమ తోటి ప్రయాణించే కొత్త ప్రయాణికులను నమ్మకూడదన్నారు. తగు జాగ్రత్తలు తీసుకొని ప్రయాణం చేయాలని ఆయన తెలియజేశారు.



బ్రాహ్మణ సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలి

నవతెలంగాణ-దేవరకొండ

బ్రాహ్మణ సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేయాలని దేవరకొండ నియోజకవర్గ బ్రాహ్మణ సంఘం సమన్వయకర్త వైద్యుల కృష్ణమూర్తి, నియోజకవర్గ కన్వీనర్ కురుమేటి వంశీకృష్ణ శర్మ కోరారు. శుక్రవారం స్థానిక కోదండ రామాలయం లో బ్రాహ్మణ సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో వారు మాట్లాడారు. దేవరకొండలో బ్రాహ్మణ సంఘం నూతన భవన నిర్మాణానికి రూ. 10 లక్షలు మంజూరయ్యాయన్నారు. అనంతరం గౌరవాధ్యక్షులుగా సురభి కృష్ణమూర్తి శర్మ, అధ్యక్షులుగా కురుమేటి రవి ప్రసాద్ శర్మ, ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్ శర్మ కార్యదర్శి గాదే కిషోర్ శర్మ ,కోశాధికారి కురుమేటి రవి శర్మ ,ప్రచార కార్యదర్శి గంప శశి కుమార్ శర్మ ,మీడియా ఇన్చార్జి లూగా గాదే గిరిధర్ రావు, ఈ టూరి రజినీకాంత్ లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో సురభి సత్యనారాయణ శర్మ, ప్రభాకర్ శర్మ ,నరహరి రావు, వెంకటాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీరామ తాపీ మేస్త్రి సంఘం సన్మానం

నూతనంగా ఏర్పడిన దేవరకొండ బ్రాహ్మణ సంఘం కార్యవర్గాన్ని శ్రీరామ తాపీ మేస్త్రి సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ తాపీ మేస్త్రి సంఘం అధ్యక్షులు శిరమోని రాములు, కార్యదర్శి జింకల మధు, ఉపాధ్యక్షులు పంగ శ్రీను, కోశాధికారి వాసు, శేఖర్ పాల్గొన్నారు.

విద్యుద్ఘాతంతో భారీ అగ్నిప్రమాదం

- పొట్టు పరిశ్రమ దగ్ధం
- సుమారు రూ.2 కోట్ల ఆస్తినష్టం
- మంటల్లో కాలిపోయిన మూడు డీసీఎంలు, రెండు యంత్రాలు, రేకుల షెడ్, రంపపుపొట్టు

నవతెలంగాణ-కట్టంగూర్

విద్యుద్ఘాతంతో పొట్టు పరిశ్రమ దగ్ధం కావడంతో రెండు కోట్ల ఆస్తి నష్టం జరిగిన సంఘటన శుక్రవారం మండల కేంద్రంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే కట్టంగూర్ కు చెందిన అన్నదమ్ములు చెరుకు రమేష్. నాగరాజు 2019లో తమ తల్లి సాయమ్మ ట్రేడర్స్ పేరుతో రంపపు పొట్టు పరిశ్రమను స్థానిక బొల్లేపల్లి రోడ్‌లో స్థాపించుకున్నారు. రోజు మాదిరిగానే పరిశ్రమ వద్ద పనులు ముగించుకొని గురువారం రాత్రి 10గంటల సమయంలో తమకు ఉన్న మూడు డీసీఎంలను లోడ్ చేసి తడవకుండా ఉండేందుకు షెడ్లో పెట్టి తాళం వేసి వెళ్లారు. గురువారం అర్ధరాత్రి ప్రమాదవశాత్తు విద్యుద్ఘాతంలో మంటలు లేవటంతో షెడ్లోని రంపపు పొట్టుకు మంటలు అంటుకున్నాయి. పక్కషెడ్ ఓనర్ సమాచారం ఇవ్వటంతో అన్నదమ్ములు శుక్రవారం ఉదయం 5గంటలకు పరిశ్రమ వద్దకు చేరుకున్నారు. అప్పటికే దట్టమైన మంటలు అలుముకోవటంతో లోనికి వెళ్లే పరిస్థితి చేజారిపోయింది. విషయం తెలుసుకున్న నల్లగొండ, నకిరేకల్ ఫైరింజన్ సిబ్బంది సంఘటనాస్థలానికి చేరుకున్నారు. షెడ్ షటర్లను ధ్వంసం చేసి మూడు డీసీఎం వాహనాలను బయటకు తీశారు. ఈ ప్రమాదంలో రూ.35 లక్షల విలువ చేసే యంత్రాలు, రూ. 60 లక్షలు విలువ చేసే మూడు డీసీఎంలు, రూ.50 లక్షలు విలువ చేసే రేకుల షెడ్, రూ. 36 లక్షల విలువ చేసే పొట్టు కలిపి మొత్తం సుమారు రూ.2 కోట్ల విలువ చేసే ఆస్తి నష్టం జరిగినట్టు బాధితులు తెలిపారు స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం, కాంగ్రెస్ సీనియర్ నాయకులు దైద రవీందర్ పరిశీలించారు. తహసీల్దార్ గగులోతు ప్రసాద్, ఆర్ ఐ కుమార్ రెడ్డిలు సంఘటనా స్థలాన్ని పరిశీలించి పంచనామా నిర్వహించారు



మహిళలను ఆర్థికస్వాలంబన లక్ష్యం దిశగా జిల్లా మహిళా సమాఖ్య

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

మహిళలను సంఘటితం చేస్తూ వారు ఆర్థిక స్వావలంబన సాధించుకునే లక్ష్యంగా జిల్లా మహిళా సమాఖ్య పనిచేస్తున్నదని కలెక్టర్ హనుమంతు కే జెండగే తెలిపారు. శుక్రవారం జిల్లా మహిళా సమాఖ్య 7వ వార్షిక సమావేశంలో ఆయన మాట్లాడారు.వార్షిక సమావేశంలో పశు ఆధారిత జీవనోపాధుల పథకం, వ్యవసాయేతర జీవనోపాదులు, బ్యాంక్ లింకేజి, జిల్లా సమాఖ్య పాల్గొన్న సామాజిక కార్యక్రమాలు, 2024-2025 సంవత్సర కార్యాచరణ ప్రణాళిక, స్కూల్ యూనిఫామ్ స్టిచ్చింగ్ మొదలైన అంశాలపై చర్చ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 17 మండల సమాఖ్యల కలయికతో జిల్లా సమాఖ్యను ఏర్పాటు చేసుకున్నారని తెలిపారు. సెర్ప్ కార్యక్రమాల అమలు ద్వారా జిల్లా స్థాయిలో నిరుపేద, పేద మహిళలను సంఘటితం చేస్తూ, వారు ఆర్థిక స్వావలంబన సాధించుటే లక్ష్యంగా జిల్లా సమాఖ్య పని చేస్తున్నదని, అన్ని ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలతో అనుసంధానం చేయడానికి మహిళా సమాఖ్య ఒక వారధిగా ఉపయోగపడుతున్నదన్నారు. జిల్లాలో 14846 చిన్న సంఘాలలో 1,56,573 మహిళా సభ్యులు ఉన్నారని తెలిపారు. మహిళల ఆర్థిక బలోపేతానికి చేపట్టిన మహిళా శక్తి కార్యక్రమాలలో జిల్లాను ముందు వరుసలో నిలపాలని సూచించారు. మహిళా సమాఖ్యల ద్వారా ఉమ్మడి జీవనోపాదుల కార్యక్రమాలలో కొత్త పనులు గుర్తించాల్సిందిగా సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కే.గంగాధర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు రేణుక ప్రధాన కార్యదర్శి సంతోషి, కోశాధికారి మౌనిక, అడిషనల్ డీఆర్డీఓ శ్రీనివాస్, డీపీఎంలు, ఏపిఎంలు, సీబీఓ, ఆడిటర్లు పాల్గొన్నారు.




మట్టి గణపతులతో.. పర్యావరణాన్ని రక్షించండి

- విన్నపం పోరాటం స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు చేకూరి లీలావతి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పర్యావరణాన్ని పరిరక్షించే విధంగా వినాయక చవితి సందర్భంగా భక్తులందరూ మట్టి విగ్రహాలనే తీసుకుని వచ్చి పూజించుకోవాలని విన్నపం పోరాటం స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు చేకూరి లీలవతి తెలియజేశారు. సిమెంటు మరియు ఇతర వస్తువులతో తయారు చేసిన విగ్రహాలు అవి ప్రకృతి పర్యావరణానికి ఎంతో హాని చేస్తాయన్నారు. ఇప్పటికే ప్రకృతి కాలుష్యం వల్ల ప్రజలు అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నారని ఆ విషయాన్ని పరిగణలోకి తీసుకొని మట్టి విగ్రహా లానే తెచ్చి పూజించుకోవాలని ఆమె తెలియజేశారు.



వెంకటనారాయణను పరామర్శించిన దైద రవీందర్

నవతెలంగాణ-నకిరేకల్

కట్టంగూరు మండలం ఈదులూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ శాఖ అధ్యక్షుడు మారబోయిన వెంకటనారాయణ ఇటీవల అస్వస్థకు గురై ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు.శుక్రవారం కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ వెంకటనారాయణ ను పరామర్శించి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఆ పార్టీ నాయకులు చంద్రయ్య, అంజయ్య, శంకర్, వెంకన్న, రంజిత్, గొలుసుల వెంకన్న, యూత్ కాంగ్రెస్ నాయకులు వెంకట్ ఉన్నారు.



తుంగతుర్తి సొసైటీ పరిధిలో 830 మందికి రుణమాఫీ

నవతెలంగాణ-తుంగతుర్తి

తుంగతుర్తి సొసైటీ పరిధిలో 830 మంది రైతులకు రూ.5 కోట్ల 8 లక్షలు రుణమాఫీ వర్తించిందని ఉమ్మడి జిల్లా డీసీసీబీ డైరెక్టర్ సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతు సహకార సొసైటీ సంఘం కార్యాలయంలో ఏర్పాటుచేసిన పాలకవర్గం సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఉమ్మడి జిల్లాలోనే తుంగతుర్తి సొసైటీని అన్ని రంగాల్లో ముందుంచేందుకు పాలకవర్గం కృషి చేయాలని అన్నారు. ప్రభుత్వం రైతులకు ఇచ్చిన రుణమాఫీలో సొసైటీలో 830 మంది రైతులకుగాను రూ.5కోట్ల 8 లక్షలు మంజూరైనట్లు ఇందులో 460 మంది రైతులకు గాను రూ. 3కోట్లకు పైగా రుణమాఫీ పంపిణీ చేయడం జరిగిందన్నారు. మిగిలిన రైతులందరికీ ఐదు రోజుల్లో రుణమాఫీ పంపిణీ చేసేందుకు సిబ్బంది పనిచేస్తోందన్నారు. రైతులకు ఎరువులు, విత్తనాలు, డీఏపీ సకాలంలో అందిస్తున్నామన్నారు.ఈ సమావేశంలో సొసైటీ వైస్ చైర్మన్ మోడెం శ్రీలత ఉపేందర్, సొసైటీ సీఈవో వందనపు వెంకటేశ్వర్లు, డైరెక్టర్లు కేతిరెడ్డి రవీందర్ రెడ్డి, రామచంద్రు, భిక్షం రెడ్డి, మజీద్, పులుగుజ్జుయాకయ్య, చాంప్లా, ఈదప్ప, రామనర్సమ్మ, పూలమ్మ సిబ్బంది యాదగిరి, ఉమేష్, మహేష్, రైతులు పాల్గొన్నారు.

సంపదవనాల పెంపకంపై పకడ్బందీగా చర్యలు

నవతెలంగాణ-పెద్దవూర

గ్రామీణ ప్రాంతాల్లో ఖాళీ స్థలాల్లో ఏర్పాటు చేసిన సంపద వనాల మొక్కల పెంపకంపై పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని మండలం ఎంపీడీఓ ఉమాదేవి అన్నారు. శుక్రవారం మండలంలోని చలకుర్తి టన్నెల్ ఏర్పాటు చేసిన సంపద వనాలను కలెక్టర్ నారాయణ రెడ్డి ఆదేశాలప్రకారం ప్లాంటేషన్ ఆడిట్ టీమ్ సభ్యులు కొల్లు బాలకృష్ణ, రమేష్ తో కలిసి సంపదవనాలను అవెన్యూ ప్లాంటేషన్ లో నాటిన మొక్కలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో శానిటేషన్లో భాగంగా పిచ్చిమొక్కలు తొలగించి,దోమల నివారణకు మందు పిచికారి చేయాలని తెలిపారు. జ్వరాలురాకుండ జాగ్రత్త లు తీసుకొనుట గురించి, పంచాయతీ కార్యదర్శి రవీందర్‌రెడ్డిని వివరాలు తీసుకున్నారు. అనంతరం గ్రామ పంచాయతీ లో రికార్డులు పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ కన్సల్టెంట్ కొండయ్య, టెక్నికల్ అసిస్టెంట్ అంజయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ రాము పాల్గొన్నారు.

ఆలేరు ప్రభుత్వాస్పత్రి స్థాయి తగ్గలేదు

- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు ప్రభుత్వాస్పత్రి 30 పడకల స్థాయి తగ్గలేదని, 15 పడకలకు కుదించబడలేదని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. ఆలేరు మండల కేంద్రంలో శుక్రవారం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం కలెక్టర్ హనుమంతు కే.జెండగేతో కలిసి ఆకస్మిక తనికి నిర్వహించిన అనంతరం మాట్లాడారు.సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆలేరు మండల మరియు పరిసర ప్రాంత ప్రజల సౌకర్యం 50 పడకల ఆసుపత్రి స్థాయికి పెంచుతామన్నారు. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహతో ఆలేరు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం స్థాయి పెంచేందుకు కృషి చేస్తానన్నారు.ప్రభుత్వాస్పత్రితో అవుట్సోర్సింగ్ ఉద్యోగులు సకాలంలో వేతనాలు అందడం లేదని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య దృష్టికి తీసుకువచ్చారు. సిబ్బంది సమస్యలు పరిష్కరిస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వాస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ స్వప్న రాథోడ్, వైద్య సిబ్బంది, కాంగ్రెస్ సభ్యులు పాల్గొన్నారు.



త్వరలో స్పెషలిస్టు సేవలు అందుబాటులోకి

- డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ శిల్పిని

నవతెలంగాణ-భువనగిరి

త్వరలో స్పెషలిస్టు సేవలు అందుబాటులోకి తీసుకొస్తామని ఆరోగ్య శాఖ ఆయుష్మాన్ ఆరోగ్యకేంద్రాల ప్రోగ్రాం ఆఫీసు డాక్టర్ శిల్పిని అన్నారు. శుక్రవారం స్థానిక ఏరియా ఆసుపత్రిలో సూపర్వైజర్లకు నిర్వహించిన సమీక్షా సమావేశంలో మాట్లాడారు .పక్కాగా రిఫరల్ సిస్టమ్‌ను తీసుకొనివస్తామని తెలిపారు.ఆరోగ్య కేంద్రాలకు స్పెషలిస్టుల సేవలు ఆరోగ్య కేంద్రాలలో తొమ్మిది రకాల వైద్య సేవలందిస్తామని తెలిపారు.గ్రామస్థాయి వరకూ స్పెషాలిటీ వైద్య సేవలను వి స్తరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఇందులో భాగంగా ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల్లోనే స్పె షాలిటీ వైద్య సేవలు ప్రారంభించాలని నిర్ణయించింది. తొలుత 9 రకాల స్పెషాలిటీ సేవలను పీహెచ్సీలలో అందుబాటులోకి తేనున్నట్టు తెలిపారు.ఇందులో గైనకాలజీ, పీడియాట్రిక్, జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, ఆప్తల్మాలజీ, డెంటల్, ఆర్థోపెడిక్స్, పల్మనరీ మెడిసిన్, ఈఎన్టీ వైద్య సేవలు ఉండగా.. వీటికి అదనంగా సైకియాట్రి సేవలను కూడా అందుబాటులోకి తీసు కురావాలని భావిస్తున్నారు. ఒక్కో రోజు ఒకరిద్దరు స్పెషలిస్ట్ డాక్టర్లతో పరీక్షలు త్వరలో అందుబాటులోకి సేవలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల (పీహెచ్సీ)లో కూడా స్పెషలిస్ట్ వైద్యసేవలు అందుబాటులోకి తీసుకురావాలని వైద్య, ఆరోగ్య శాఖ నిర్ణయించిందని తెలిపారు. ఉదాహరణకు ప్రతిసోమవారం గైనకాలజీ, పీడియాట్రిక్స్, మంగళవారం ఆర్థోపెడిక్స్, బుధవారంజనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ అందుబాటులో ఉంటాయన్నారు.అలాగే, ఒక పీహెచ్‌సీలో సోమవారం గైనకాలజీ, పీడియాట్రిక్స్ డాక్టర్లు ఉంటే, మరో పీహెచ్‌సీలోసోమవారం ఆర్థోపెడిక్స్ లేదా మరేదైనా సర్వీసు అందుబాటులో ఉంటుందన్నారు.



రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

నవతెలంగాణ-చివ్వెంల

రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని వల్లభాపురం శివారులో హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారి 65పై శుక్రవారం చోటుచేసుకుంది. మండల ఎస్సై వెంకట్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. ఆత్మకూర్ ఎస్ మండలం పాత సూర్యాపేట గ్రామానికి చెందిన కుంచం పాపయ్య(44) కోదాడలోని ఓ క్రషర్ మిల్లులో పనిచేస్తున్నాడు. శుక్రవారం తన సొంత గ్రామమైన పాత సూర్యాపేటకు ద్విచక్ర వాహనంపై వస్తుండగా విజయవాడ నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న కారు పాపయ్య బైకును ఢీకొంది. ఈ ఘటనలో పాపయ్యకు తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మరణించాడు. మృతుడు తమ్ముడు కొంచెం శంబయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకట్ రెడ్డి వెల్లడించారు. మృతునికి భార్య ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. మృత దేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం కుటుంబ సభ్యులకు అంద జేసినట్లు ఎస్సై తెలిపారు.



సమస్యలను పరిష్కరించాలని వినతి

నవతెలంగాణ-మిర్యాలగూడరూరల్

తమ సమస్యలను పరిష్కరించాలని శుక్రవారం అసిస్టెంట్ కేర్ టేకర్లు, జేఎల్ఎస్ లు, పీఈటీలు స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఇటీవల జయలస్ పీఈటీ, ఏఎన్ఎం డిఇఓ అసిస్టెంట్ కేర్ లను అకారణంగా తొలగించడం జరిగిందన్నారు. వీరిని అకారణంగా తొలగిస్తే విద్యార్థులకు ఇబ్బందులు ఏర్పడతాయని పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ ఆలోచించి తొలగించిన వారిని వెంటనే విధుల్లోకి తీసుకొని కుటుంబాలకు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో అసిస్టెంట్ నాగునాయక్, జేఎల్ఎస్ సత్యనారాయణ, అనిల్‌రెడ్డి, బ్రహ్మచా,రి పుల్లయ్య, మధుసూదన్ రెడ్డి, జావిద్, నాగేశ్వరరావు ,పి ఈ టి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

రైతు రుణ మాఫీలో కొర్రీలు లేకుండా చూడాలని దీక్ష

నవతెలంగాణ-త్రిపురారం

రుణ మాఫీలో కొర్రీలు లేకుండా చేసి రైతులకు రుణమాఫీ చేసేలా బ్యాంకులకు, అలాగే వ్యవసాయ శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని డిమాండ్ చేస్తూ రైతులు, బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం మండల కేంద్రంలో రైతు వేదిక ఎదుట ఒక్కరోజు దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా బీ ఆర్ ఎస్ నాయకులు, రైతులుమాట్లాడుతూ రైతు రుణ మాఫీ వచ్చిన దగ్గరి నుండి తమ బ్యాంకు అధికారుల వ్యవసాయ శాఖ అధికారుల చుట్టూ తిరుగుతున్నా ఎక్కడ సమాధానం దొరకడం లేదన్నారు. రైతు రుణ మాఫీ కి ఒకసారి రేషన్ కార్డు అవసరం అని మరొక సారి రేషన్ కార్డులు అవసరం లేదని చెప్పడం తో రైతులు గందరగోళం లో పడినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ నాయకులు, త్రిపురారం మండల మాజీ సర్పంచ్ అనుముల శ్రీనివాస్ రెడ్డి, రైతు శ్యాంసుందర్ రెడ్డి, బండారు ప్రసాద్, ధనవత్ బిచ్చు, మాజీ సర్పంచ్ సుశీల్ నాయక్, దస్తగిరి పాల్గొన్నారు.

మహిళలకు రక్షణ కల్పించండి : ఐద్వా

నవ తెలంగాణ -నకిరేకల్

మహిళలకు రక్షణ కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఐద్వా జిల్లా ఆఫీస్ బేరర్ చెన్నబోయిన నాగమణి పేర్కొన్నారు. శుక్రవారం నకిరేకల్ పట్టణంలోని 3, 10 వార్డులలో ఐద్వా కమిటీలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత ప్రయాణం అమలు చేసిన అమలు చేయడం సంతోషకరమైనప్పటికీ బస్సులు సంఖ్య పెంచకపోవడంతో మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలకు ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రూ. 2500 నేటికీ అమలు చేయకపోవడం విచారకరమన్నారు. అనంతరం పదవ వార్డు పన్నాల గూడెం అధ్యక్షురాలుగా జిల్లా సోమమ్మ, కార్యదర్శిగా చిలుక కాంత, మూడో వార్డు అధ్యక్షురాలుగా కాడింగు జానమ్మ, కార్యదర్శిగా సొప్పరి మంగమ్మ లను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో ఆ సంఘం జిల్లా కమిటీ సభ్యురాలు బహు రోజు ఇందిరా, పట్టణ అధ్యక్షురాలు పన్నాల శశికళ, ప్రతినిధులు రేణుక, రేష్మ, సరిత, కవిత, వనిత, దేవకమ్మ, లక్ష్మమ్మ, మహేశ్వరి పాల్గొన్నారు.

మహిళా డిగ్రీ కళాశాలలో హెల్త్ క్యాంప్

నవతెలంగాణ- దేవరకొండ

తెలంగాణ గిరిజన సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాల లో శుక్రవారం బొడ్డుపల్లి పిహెచ సి ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపు నిర్వహించారు. ప్రస్తుతం సీజనల్ వ్యాధులు వస్తున్నందున విద్యార్థినులకు వివిధ ఆరోగ్య పరీక్షలు(బ్లడ్ టెస్ట్) నిర్వహించారు. వాతావరణ మార్పుల వల్ల కలుగుతున్న సీజనల్ వ్యాధుల గురించి విద్యార్థినీలకు అవగాహన కల్పించి, తగు జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్ ఆర్. విజయ సూచించారు . అనంతరం వైద్య సిబ్బంది ఆహార నాణ్యతలను పరీక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎస్.శ్వేత, కళాశాల స్టాఫ్ నర్స్ సరిత, కృష్ణవేణీ మరియు అధ్యాపక బృందం, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీ ధరలకే ఎరువులను అమ్మాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

ఫర్టిలైజర్ దుకాణాదారులు రైతులకు ఎమ్మార్పీ ధరలకే ఎరువులను విక్రయించాలని ఏవో సైదానాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని ఆయా ఫర్టిలైజర్ దుకాణాలను ఆయన తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఎమ్మార్పీ ధరల కంటే ఎక్కువగా అమ్మినట్లు ఫిర్యాదులు అందితే ఆ దుకాణాలపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎరువులను ఈ- పాస్ ద్వారానే విక్రయించాలన్నారు. మండలంలో రైతులకు కావాల్సిన యూరియా అందుబాటులో ఉన్నందున రైతులు అధైర్య పడవద్దన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

మృతదేహం కోసం వేచి ఉండే బంధువులకు సరైన సౌకర్యాలు కల్పించాలి

- **కలెక్టర్ హనుమంత్ కే జెండగే**

నవతెలంగాణ-ఆలేరుటౌను

మృతుల పోస్టుమార్టం అనంతరం, మృతదేహం కొరకు వచ్చే బంధువులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలన్ని కలెక్టర్ హనుమంత్ కె.జెండగే అన్నారు. మండలకేంద్రంలో శుక్రవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద పోస్టుమార్టం కొరకు, మృతుల బంధువులు వచ్చి వేచి ఉండు గదిని క్షుణ్ణంగా పరిశీలించారు.గదులలో మెరుగైన సౌకర్యాలు కల్పించాలని ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ స్వప్న రాథోడ్‌కు సూచించారు.మెరుగైన సౌకర్యాలు కల్పించాలన్నారు. అంతకుముందు ఆస్పత్రి పరిస్థితులపై వైద్యులతో సమావేశమయ్యారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య మిత్ర కాటమయ్య, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు విద్యార్థులకు మార్గదర్శకంగా ఉండాలి

- **ఎమ్మెల్యే వేముల వీరేశం**

నవతెలంగాణ-నకిరేకల్

ఉపాధ్యాయులు విద్యార్థులకు మార్గదర్శకంగా ఉండి వారిని ఉన్నత స్థాయికి ఎదిగేలా కృషి చేయాలని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. శుక్రవారం ఉపాధ్యాయ స్థానిక శ్రీ శ్రీనివాస ఫంక్షన్ హాల్ లో నియోజకవర్గస్థాయి ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలో బలోపేతం చేసేందుకు తమ వంతు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓలు, నియోజకవర్గస్థాయి ఉపాధ్యాయులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చిన్న సినిమాలు సమాజాన్ని ప్రభావితం చేస్తాయి

- **మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి**

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

చిన్న సినిమాలు సమాజాన్ని ప్రభావితం చేస్తాయని తెలంగాణ రాష్ట్ర రోడ్డు భవనాలు సినిమా ఫోటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని చెరువుగట్టు గ్రామానికి చెందిన రేగట్టి లింగారెడ్డి. నిర్మాత దర్శకత్వం వహించి శ్రీ రామలింగేశ్వర ఆర్ట్స్ బ్యానర్ పై రూపొందిన మీకు ఇష్టమైతే రేపే పెళ్లి చిత్రాన్ని స్థానిక శాసనసభ్యులు వేముల వీరేశంతో కలిసి ఆయన సినిమాను విడుదల చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజాన్ని ప్రభావితం చేసే సినిమాలు రూపొందించడం అభినందనీయమని లింగారెడ్డిని కొని యాడారు. చిన్న సినిమాలను ప్రోత్సహించి కొత్త డైరెక్టర్లు, ప్రొడ్యూసర్లు, నటీనటులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని, సినీపరిశ్రమ అభివృద్ధికి తన సహా యసహకారాలు అందిస్తానని పేర్కొన్నారు. బండారు దానయ్య కవి రచించి, స్వరపరిచిన చిత్రంలో నూతన నటీనటులు ఆదిత్య ఓం, రాహుల్, రోహిణి, అంజనా శ్రీనివాస్‌లు హీరో హీరోయిన్లుగా నటిస్తుండగా పోసాని, సుమన్, జబర్ దస్త్ టీం కూడా ఇందులో నటించారు. థియేటర్లు సరిగా లేకపోవడంతో అధై ర్యపడకుండా ఓటిటిల ద్వారా తమ సిని మాలను ప్రదర్శించడానికి వీలుగా అన్ని సదు పాయాలను కల్పిస్తానని, మరే ఇతర అవసరాలకైనా తనను సంప్రదించవచ్చని కోమటిరెడ్డి తెలిపారు. అదే విధంగా రాచకొండలో ఫార్మాసిటీతో పాటు నూతన ఫిల్మ్ సిటీని కూడా ఏర్పాటు చేయడానికి ముఖ్యమంత్రితో చర్చించినట్లు, త్వరలో దీనిపై వివరణ ఇస్తామని తెలిపారు. లక్షల కోట్టు పెట్టి భారీ బడ్జెట్లతో సినిమాలను నిర్మిస్తున్న పోటీ ప్రపంచంలో సామాన్య వక్తిగా తన జీవితాన్ని కొనసాగిస్తూనే ఇంతటి విజయాన్ని సాధించి ఒక చిత్రాన్కిఇ నిర్మాతగా, దర్శకునిగా తన ప్రతిభను చాటుకున్న రేగట్టె లింగారెడ్డిని ప్రత్యేకంగా అభినందించి తనతో పాటు గ్రామీణ కళాకారులను ప్రోత్సహి ంచడంపట్ల హర్షం వ్యక్తం చేశారు. కా ర్యక్రమంలో భువనగిరి పార్లమెంటు సభ్యులు కిరణ్ కుమార్ రెడ్డి, తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సమేల్, మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, పాశం శ్రీనివాస్ రెడ్డి,వడ్డె భూపాల్ రెడ్డి, రేగట్టె నవీన్ రెడ్డి, నేతగాని కృష్ణ, వారాల రమేష్, గడుసు శశిధర్ రెడ్డి, కొమ్మనబోయిన మల్లేష్, కల్లూరి శ్రీను, పున్నం రాజు,కొంపెల్లి సైదులు పాల్గొన్నారు.

బయో ఇంధన, ఇతర ఉత్పత్తులకు భవిష్యత్తు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

బయో ఇంధన ఇతర ఉత్పత్తులకు భవిష్యత్తు ఉందని సిడిఎఫ్టి శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం బయోటెక్నాలజీ విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం బయోటెక్నాలజీ బయో కెమిస్ట్రీ, బోటనీ, ఐపీసీ విద్యార్థులకు బయో టెక్నాలజీ ఇండియా, భారత ప్రభుత్వ సంస్థ (సి డి ఎఫ్ డి) సెంటర్ ఫర్ డిఎన్ఏ ఫింగర్ ప్రింటింగ్ అండ్ డయాగ్నస్టిక్స్ చెందిన శాస్త్రవేత్తలు బయోటెక్నాలజీ రంగంలో పరిశోధనలు భారత భవిష్యత్తుపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు మధుసూదన్‌రెడ్డి, సుబ్బారెడ్డి, యతీష్, రమేష్‌లు సిడిఎఫ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న పరిశోధనలు విద్యార్థులకు వివరించారు. శాస్త్రవేత్త డా రమేష్ మాట్లాడుతూ రాబోవు రోజుల్లో బయో ఇంధనం, ఇతర ఉత్పత్తుల పరిశోధనల ద్వారా పర్యావరణ రక్షణ, ఆర్థికం , ఉద్యోగిత లో పెను మార్పులు జరగనున్నట్లు తెలిపారు.. ఈ3 ఎన్విరాన్మెంట్ ఎకానమీ అండ్ ఎంప్లాయిబిలిటీ విధానంలో బయో ఉత్పత్తుల పరిశోధనలు సాగిస్తున్నట్లు తెలిపారు. నేటి వరకు కేవలం ఇథనాల్ సంశ్లేషణ వరకు మాత్రమే పరిశోధనలు పరిమితమయ్యాయని, రాబోవు రోజుల్లో మరిన్ని వస్తువుల రూపంలో నిత్యావసర వస్తువులుగా బయో ఉత్పత్తులు రానున్నట్లు తెలిపారు. ఈ రంగంలో మరిన్ని పరిశోధనలతో పాటు యువ శాస్త్రవేత్తలను ప్రోత్సహించే దిశగా కార్యశాలలు శిక్షణలతో పాటు పీహెచ్డీ సైతం అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. వ్యవసాయ వ్యర్థాలు ఇతర దైనందిన వ్యర్థాలను సైతం పర్యావరణ హితమైన, ఆర్థిక పరిపుష్టికి మరియు ఉపాధి అవకాశాలు కల్పించడం ఎంతైనా అవసరమన్నారు. ఈ రంగంలో ఉన్న అపార అవకాశాలను భారతీయ విద్యార్థులు చేజిక్కించుకునేందుకు త్వరపడి మానవ వనరుల రూపంలో ప్రపంచవ్యాప్తంగా సేవలు అందించవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, బయోటెక్నాలజీ విభాగ అధిపతి డా ప్రేమ్సాగర్, డా తిరుమల, రామచంద్రగౌడ్, సమ్రీన్, ప్రియదర్శిని, తిరుపతి,అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులుగా ప్రశాంత్, నవీన్‌కుమార్

నవతెలంగాణ-మిర్యాలగూడ

నల్గొండ జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ నూతన అధ్యక్ష ,కార్యదర్శులుగా మిర్యాలగూడ పట్టణానికి చెందిన డాక్టర్ టి.ప్రశాంత్, పి.నవీన్ కుమార్‌ను నియమిస్తూ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ఉత్తర్వులు జారీచేసింది. ఈ మేరకు మిర్యాలగూడలోని డీఎస్ఏ ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధి యువీ ఎన్.బాబు నూతన అధ్యక్ష కార్యదర్శులకు నియామక పత్రాలు అందజేశారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిర్యాలగూడ ప్రాంతంతో పాటు జిల్లాలో బ్యాడ్మింటన్ క్రీడాభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామన్నారు. వారిని ఉమ్మడి జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ కార్యదర్శి తోట రంగారావు, జిల్లా కోచ్ మారబోయిన రామకృష్ణ, నేతి రాహుల్ సాంకృత్యాన్, పలువురు సీనియర్ బాడ్మింటన్ క్రీడాకారులు అభినందించారు.

తరగతి గదులను నిర్మించాలని వినతి

నవతెలంగాణ- నకిరేకల్

మండలంలోని నోముల గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శిథిలావస్థలో ఉన్న తరగతి గదుల స్థానంలో నూతన గదులను నిర్మించాలని కోరుతూ శుక్రవారం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం.చలమరాజు ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశమును కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో ఉన్న తరగతి గదులు శిథిలవస్థకు చేరడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో ఉపాధ్యాయులు శ్రీనివాస్, వెంకటయ్య, ఎం కవిత, సుందరి, కాంగ్రెస్ పార్టీ నాయకులు యాస కరుణాకర్ రెడ్డి ఉన్నారు.

గాలి కాలుష్యంపై అవగాహన

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

నల్లగొండ మున్సిపల్ శాఖ, కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రంలోని దేవరకొండ రోడ్డులో గల ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో నీలి ఆకాశాల కోసం స్వచ్ఛమైన గాలి అంతర్జాతీయ దినోత్సవని నిర్వహించారు. ఈ సందర్భంగా నిపుణులు విద్యార్థినిలకు గాలి కాలుష్యంపై అవగాహన కల్పించారు. కాలేజీ ఆవరణలో పచ్చదనం పెంపొందించడంతో పాటు గాలి కాలుష్యాన్ని తగ్గించడానికి వృక్షార్పణ కార్యక్రమం నిర్వహించారు. నల్లగొండ మున్సిపల్ కౌన్సిల్, స్వచ్ఛ వాయు సర్వేక్షణ్ ర్యాంకుల్లో రెండవ స్థానం సాధించి గర్వకారణంగా నిలిచిందని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థినులకు మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు. సైకిల్ పై కళాశాలకు వచ్చే విద్యార్థినులను ప్రత్యేకంగా అభినందించారు.అంతుకుముందు గడియారం చౌరస్తా నుండి ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాములు,డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అశోక్, స్వాతి, రామకృష్ణ, కాలుష్య నియంత్రణ మండలి అధికారులు, సురేష్ గుప్తా, తదితరులు పాల్గొన్నారు.

పేదలకు ఇండ్ల స్థలాలివ్వాలని నిరసన

నవతెలంగాణ-ఆలేరుటౌన్

పేదలందరికీ ఇండ్లస్థలాలివ్వాలని కోరుతూ సీపీఐ ఆధ్వర్యంలో ఆలేరు మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట శుక్రవారం నిరసన తెలిపారు. తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా నాయకులు చెక్క వెంకటేశ్, మండల కార్యదర్శి చౌడబోయిన కనకయ్య ప్రజానాట్య మండలి నాయకులు పోతు ప్రవీణ్, కొలనుపాక గ్రామ శాఖ కార్యదర్శి పొన్నబోయిన రవి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు చౌడబోయిన పరుశరాములు, భవన నిర్మాణకార్మిక సంఘం నాయకులు కిరబోయిన స్వామి, ధారవోదయ, సరళ,కొరుటూరు శ్రీను, వెంకటేశ్, తుమ్మల నాగమణి,జహంగీర్‌బీ, వెంకటేష్ ,పుష్పలత, తదితరులు పాల్గొన్నారు.

ఆలేరులో 100 పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

నియోజకవర్గ కేంద్రమైన ఆలేరులో 100 పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని, ప్రభుత్వాలు ఎన్ని మారిన, ఆలేరు ప్రజల రాత మారడం లేదని, ఆలేరుకు వంద పడకల ఆసుపత్రి ఏది, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, గత పాలకులు చేసిన పొరపాట్లే మీరూ చేయకండని పీవైఎల్ జిల్లా కార్యదర్శి బెజారి కుమార్ అన్నారు మండల కేంద్రంలో శుక్రవారం సీపీఐఎంఎల్ న్యూ డెమోక్రసీ కార్యాలయం ఆవరణలో పీవైఎల్ సభ్యుల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో పీవైఎల్ జిల్లా అధ్యక్షులు సాదుల శ్రీకాంత్, జిల్లా సహాయకార్యదర్శి చిరబోయిన బాలకృష్ణ, జిల్లా నాయకులు మంగళపెల్లి శివ, చెకిలం వెంకటేష్, కొంగరి శివ, ఆకుల కృష్ణ, మధు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ కై మట్టి విగ్రహాలనే పూజించండి

నవతెలంగాణ-భువనగిరి అర్బన్

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు నడు బిగించాలని మట్టి వినాయక విగ్రహాలను పూజించాలని ఎనిమిదో వార్డు కౌన్సిలర్ పంగ రెక్కల స్వామి కోరారు. శుక్రవారం స్థానిక పట్టణ కేంద్రంలోని జంకానగూడాలో మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు ఇట్టబోయిన సబితా గోపాల్, ఇట్టబోయిన పావని, ఉడత రమేష్,శ్రవణ్, షాబుద్దీన్,లక్ష్మి ,శ్రవణ్ పాల్గొన్నారు.